RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



పాఠకులు, ప్రకటనకర్తలకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.

– తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :290 ఆదివారం , ఫిబ్రవరి 15, 2026, పేజీలు -20 వెల :5/-

### రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు

# కేబినేట్ ఆమోదం

### అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504 కోట్ల విలువైన - మిగతా2లో

### మున్సిపాలిటీలను ఆదర్శంగా

# తీర్చిదిద్దుదాం

**మున్సిపల్ ఫలితాల పై పార్టీ నేతలతో సిఎం రేవంత్**

**గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం పై కుదిరిన అవగాహన**

**మేయర్ సిపిఐకి, డిప్యూటి మేయర్ కాంగ్రెస్‌కు**

**సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడ్డి భేటీలో నిర్ణయం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాల న్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాల న్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.



2లో

### చక్రం తిప్పిన పిసిసి చీఫ్

# మహేశ్ గౌడ్


### కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు - మిగతా2లో

### రైతుల సంఘాల పేరుతో

# రాహుల్ భేటీ కృత్రిమం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. - మిగతా2లో

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ

# చేసిన కాంగ్రెస్

### నైతిక విజయం తమదే అన్న వేముల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలదే - మిగతా2లో

### మున్సిపల్ ఎన్నికల్లో

# దౌర్జన్యాలు

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిం దని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ - మిగతా2లో

### సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి

# కమలాదేవి మృతి

### సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30గంటలకు హైదరా బాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయా న్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయో భిలాషులు - మిగతా2లో

### లాయర్ స్వప్న కేసులో

# నిందితుల అరెస్ట్

### హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం



12లో

### మున్సిపల్ ఫలితాల ప్రభావం

# అసెంబ్లీ పై ఉండదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ - మిగతా2లో

### బిజెపితో బిఆర్ఎస్

# పొత్తులకు తెర

### మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ,బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కంచుకోట ఉత్తర - మిగతా2లో

### శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి

# బ్రహ్మోత్సవాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** శ్రీ శైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శన మిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేద పండితులు ఆలయ చైర్మన్, సభ్యులు, ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. - మిగతా12లో



### కరీంనగర్ మేయర్

# పీఠం బిజెపిదే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ - మిగతా2లో

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్ఘర్ సెక్షన్ అభ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలి గారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లు గా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్ఎస్ ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సు వాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుంద మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11, ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్ కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు,ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం కానున్నారు.

## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్వినయోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటు న్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆర్ఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు.ఎన్నికల్లో గెలుపోట ములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.

## సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

-మొదటిపేజీ తరువాయి

సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు.ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల పై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు,కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చిం చారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం -1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా -1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరో వైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీని పై ఆ 8 మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారంఅవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

-మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీ పై ఉండదు

-మొదటిపేజీ తరువాయి

ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానిం చారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెం లో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

-మొదటిపేజీ తరువాయి

భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

-మొదటిపేజీ తరువాయి

కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతి పై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణ మన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# ప్రతి తాండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

**– జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్**

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14.



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ. జయంతిని ఘనంగా నిర్వహించాలని నిజామాబాద్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ జిల్లాలో ఉన్న మండలాల అధ్యక్షులకు ప్రతి తాండా సేవాలాల్ సేన అధ్యక్షులకు తాండ నాయక్ కారోబర్లకు పిలుపునిచ్చారు. ఈ జయంతి సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిజామాబాద్ జిల్లాలోని ప్రతి మండలంలో ప్రతి తండాలో ఫిబ్రవరి 15న భోగి బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి జయంతిని అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బంజారా సమాజన్ని చైతన్యవంతులు చేసేందుకు సేవలాల్ మహారాజ్ తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. జంతు హింసలను ఆపాలని ప్రాణకోటి పై జాలి చూపాలని మద్యం మాంసం అలవాట్లను దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని జంతువులను కాపాడుకోవాలని, ప్రకృతిని కాపాడుకోవాలని, నిజమైన భక్తితో ఆయన చాటి చెప్పారు. పెద్ద మనుషులకు గౌరవించాలని ఆడపిల్లలకు గౌరవించాలని ప్రతి ఇంట్లో ఆవులను పెంచాలని ఎన్నో మార్గదర్శకాలు చూపించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ తన చిన్నతనం నుంచి సేవా గుణం నుంచి ఆవులను మేపుతూ తాండాలను ఏర్పాటు చేసి తండాలోని నాయక్ కారోబార్ల వ్యవస్థను ఏర్పాటుచేసిన మహా గొప్ప వ్యక్తి అన్నారు. ఆవులను మేపుతూ ఇండియా మొత్తం సందర్శించిన ఆధ్యాత్మిక గురువు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి తాండాలో ఘనంగా నిర్వహించాలని సేవలాల్ సేన అధ్యక్షులకు తాండల నాయక్ కారోబార్లకు ఆయన కోరారు.

# పాలేరు చెరువులోకి దూసుకెళ్లిన కారు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

పాలేరు చెరువులోకి ఓ కారు అదుపుతప్పి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. మృతుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా ప్రాథమికంగా గుర్తించారు. స్థానిక జాలర్ల సహాయంతో చెరువులో మునిగిన కారును బయటకు తీసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సంఘటన స్థలానికి అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మరిన్ని వివరాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే తెలియజేయబడతాయి.

# దక్షిణకాశీ “స్వయంభులింగ మహాక్షేత్రం“ మహాశివరాత్రికి ముస్తాబైనది

భిక్కనూరు ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన క్షేవక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది,భక్తులకు కొల్చిన వారికి కొంగుబంగారంగా ఈ పుణ్యక్షేత్రంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబైంది, భక్తులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు దేవస్థానం తరపున ఏర్పాట్లు చేశారు, మహాశివరాత్రి సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు వివిధ జిల్లాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

**ఆలయం విశిష్టత ప్రాముఖ్యం**

శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహా క్షేత్రం చాలా పురాతన ప్రాశస్త్యం ఉన్న శివాలయం ఈ క్షేత్రం సుమారు 1200 సంవత్సరాల క్రితం వెలసినది అని పురాణగాథ,ఈ క్షేత్రం శ్రీ సిద్ధగిరి శ్రీ రామగిరి ఋషుల తపోబలంతో వెలసినది అని పురాణ తాళపత్రగ్రంథాలు తెలిపిన ప్రకారంలో ఆమహా ఋషులు పూర్వం ఇప్పుడు పిలువబడే భిక్కనూరు అను గ్రామంలో ఉన్న దట్టమైన అడవి ప్రాంతంలో ఉదయం వేళ ఆఋషులు ఆవుల మందతో ఆప్రాంతంలో ఆవులను మేత కోసం తీసుకువెళ్లేవారు ఆక్రమంలో అందులో గోమాత ఆప్రాంతంలో సంచరిస్తూ పాలధారను విడిచిన సందర్భాన్ని ఋషులు గమనించి ఇది ఏంటి మహత్యం అని వారికున్న మహత్యంతో పరీక్షచేయగా వారి స్వప్నంలో స్వయంగా స్వామి వారు వచ్చి ఈప్రాంతంలో నేను స్వయంగా వెలిసితిని అని తెలిపారు ఈక్రమంలో వారు ఆనంద ముగ్ధులై స్వామి నీపేరు ఏంటి ఎలా నిర్మాణం చేయమంటారు మా వద్ద ఎలాంటి న్యాయపైస లేదు అని స్వామివారితో స్వప్నంలో చెప్పిన వెంటనే మీకున్న తాళపత్ర గ్రంథాలుతో మీ మంత్రబలంతో దేవాలయం నిర్మాణం జరుగుతుంది అని స్వామివారు వారికి ఆజ్ఞాపించగా స్వామి దేవాలయానికి నామకరణం చెప్పండి అనగా మీరు ఇద్దరు అన్నతమ్ముళ్లు అందులో పెద్దవారు సిద్ధగిరి తమ్ముడు రామగిరి మీఇద్దరి పేరున శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంగా నామకరణం చేయమని వారికి స్వప్నంలో స్వామివారు ఆదేశించగా ఈ పేరున ఈ దేవాలయం వెలిసినది, అంతేకాకుండా ఈ దేవాలయం ప్రాంగణంలో మూలబావి నీరు చాలా పవిత్రమైనది ఈ నీరు స్వీకరించిన స్నానమాచరించిన ఫలం కలుగునని స్వామి వారి తెలుపగా అడవి ప్రాంతంలో స్వయంగా నిలిచినటువంటి ఇతిహాసంలో తెలిపిన విషయం, ఈ క్రమంలో స్వామివారి పానమట్టం తూర్పు ముఖమున ఉండి స్వామి వారు ఉత్తరం దిశలో ఉంటూ స్వయంభూ లింగంకు తూర్పు ద్వారంలో సూర్యకిరణాలు తాకుతు ఉంటాయి, లింగం పానమట్టం లోపల స్వయంగా వెలిసి ఉంటుంది, దేవాలయం ప్రాంగణంలో పుష్కరిణి కోనేరు తో పాటు ఆలయం ప్రాంగణంలో పార్వతి అమ్మవారు, కుమారస్వామి, దత్తాత్రేయ స్వామి దేవాలయాలు కలవు, దేవాలయం కు ముందు భాగంలో వీరభద్ర స్వామి దేవాలయం కలదు,ఈ క్రమంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి మహా అభిషేకంతో పాటు లింగోద్భవ అభిషేకం చేస్తూ అభిషేకాలు నిర్వహిస్తారు, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో విశేషాలు నిర్వహిస్తారు, అదేవిధంగా ప్రత్యేక కామునిపౌర్ణమి తర్వాత స్వామివారికి ప్రత్యేక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. భిక్కనూరు గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దగ్గర ఉన్నటువంటి మహా రుషుల సమాధిని భక్తులు ఇప్పుడు కూడా బ్రహ్మోత్సవాలు భాగంగా కోలుస్తుంటారు.



**మహాశివరాత్రి పర్వదినం**

మహాశివరాత్రి విశిష్టత కూడిన ఒక పండగ మాత్రమే కాదు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక ఈ పర్వదినం ప్రాముఖ్యతను పరిశీలిస్తే పురాణాల ప్రకారం శివుడు లింగా రూపంలో ఉద్భవించిన రోజు ఇదే అర్ధరాత్రి వేళ జరిగే లింగోద్భవ కాల పూజ అత్యంత పరమైనదిగా భావిస్తారు. ఈ రోజున భక్తులందరూ మనసును నిగ్రహించుకోవడానికి ఉపవాసం చేసి అజ్ఞానమనే చీకటిని తొలగించుకోవడానికి జాగరణ చేస్తారు ఈ రోజున భక్తులు ఆచరించి ముఖ్యమైన విధి ప్రకృతి మార్పు శివరాత్రి సమయానికి చలి తగ్గి వాతావరణంలో మార్పులు మొదలవుతాయి ఆధ్యాత్మికంగా ఇది జీవుడు పరమాత్మ వైపు ప్రయాణించే సమయంగా పరిగణించబడుతుంది అని పురాణ గాథ.

# అంగన్వాడీ పిల్లలకు యూనిఫాంల పంపిణీ



ఇల్లంతకుంట ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల వెల్జిపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు శనివారం యూనిఫాంలను సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల పౌష్టికాహారం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.పిల్లలు గ్రామ భవిష్యత్తని, వారికి చిన్న వయసులోనే మంచి పోషణ, ఆరోగ్యం, విద్య అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.యూనిఫాంల పంపిణీతో విద్యపై ఆసక్తి పెరగడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులకు చేరేలా గ్రామపంచాయతీ తరపున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీకి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు గొల్ల కమిటీ మల్లవ్వ, శంకర్, సంగెం ముత్తవ్వ, బొల్లారం ప్రసన్న కుమార్, అంగన్వాడీ టీచర్ మంజుల, సహాయకురాలు సత్తవ్వ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి శుభాకాంక్షలు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు.

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి అనేది భక్తి, ఆత్మ పరిశీలన, ధ్యానం మరియు దైవానుభూతికి ప్రతీక అని పేర్కొన్నారు. పరమేశ్వరుని ఆరాధన ద్వారా మనలోని చెడు ఆలోచనలు తొలగిపోయి, సత్సంకల్పాలు పెంపొందుతాయని తెలిపారు. శివుని కృప ఉంటే అసాధ్యం కూడా సాధ్యమవుతుందని, ప్రతి కుటుంబంలో ఐక్యత, ఆనందం, ఆరోగ్యం నెలకొనాలని వారు ఆకాంక్షించారు. యువత మంచి మార్గంలో నడవాలని, సమాజంలో సత్సంబంధాలు, పరస్పర గౌరవం పెరగాలని కోరారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ శివనామ స్మరణతో, ఆధ్యాత్మిక చింతనతో, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు.ఆ భోళేశంకరుని ఆశీస్సులతో ప్రాంత ప్రజలందరూ సుఖశాంతులతో, ఐశ్వర్య సమృద్ధితో జీవించాలని వారు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఓం నమః శివాయ

# ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభం జర్నలిజం

- **ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**
- **ప్రజల సమస్యలపై ధైర్యంగా నిలబడాలి మీడియాకు పిలుపు**
- **ఉప్పల్ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలి**
- **ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం**


మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ కమిటీ సభ్యులు నూతన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. డాక్టర్ ఎం వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ “ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగవ స్తంభంగా నిలుస్తుంది. ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత సమాచారం అందించడం మాత్రమే కాదు, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం కూడా మీడియా బాధ్యత. జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ధైర్యంగా ప్రజల తరపున నిలబడాలి” అని పేర్కొన్నారు అలాగే ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని తెలిపారు ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో మీడియా ప్రతినిధులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబిసి మోర్చ జనరల్ సెక్రెటరీ రేవు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..




మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ఈ నెల 16వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# యువతకు వ్యాపారమే అభివృద్ధికి పునాది

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:



యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ రామరాజు నగర్ మెయిన్ రోడ్, సుచిత్ర సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్మాక్ఎంజ్ కాఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత స్వయంకృషితో వ్యాపార రంగంలో అడుగులు వేయడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా యువకులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. అనంతరం షాప్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ భవిష్యత్తులో వ్యాపారాన్ని మరింత విస్తరించి విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నల్లనాగుల నాగరాజు, మధు, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 'బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు!



సదాశివనగర్, ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):

బంజారాల్లో సామాజిక,సాంస్కృతిక,ఆధ్యాత్మిక చైతన్యాన్ని,దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ సదాశివనగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయ కుమార్, వజ్జపల్లి తాండ సర్పంచ్ సంధ్య అన్నారు.వీరుడిగా,సంఘసంస్కర్ గా,దార్శనికుడిగా,వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండల గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తిస్తూ ప్రతి తండాల్లో ఇంటింటా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన,ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటానికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి గొప్పదని వెల్లడించారు.తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకొనే దిశగా సంత్ సేవాలాల్ జీవితాంతం పోరాటం సాగించారని పేర్కొన్నారు.

## "అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతు ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ గెలుపు



సదాశివనగర్, ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేస్తున్న కృషికి ఎల్లారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ కైవసం చేసిందని సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని విజయంమని అన్నారు.ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న నమ్మకంతో ఎల్లారెడ్డిలో విజయం సాధించమన్నారు. గత రెండు సంవత్సరాలు నుంచి ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్యానాయక్,సిడిసి చైర్మన్ ఇర్షాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు భాగయ్య,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ రాజేందర్,మాజీ సోసైటీ చైర్మెన్ సదాశివరెడ్డి,నాయకులు మహేందర్ రెడ్డి,లింగారెడ్డి,బత్తుల రాములు,సంజీవ్ రెడ్డి, సాయరెడ్డి, విఠల్, పరశురామ్,చిన్నాన్న,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానాలు, వినతులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్‌లో ఉన్న తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పలు ఆహ్వానాలను ఆయనకు అందజేశారు. ఆహ్వానాలను స్వీకరించిన అనంతరం నాయకులు, కార్యకర్తలు కూన శ్రీశైలంగౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మాజీ శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. కూన శ్రీశైలం గౌడ్ ఆయా సమస్యల పై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చైతన్యానికి ఆలయాలే కేంద్రబిందువులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:



ఆలయాలు ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక విలువలకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ సొసైటీ కాలనీలో గల కామాక్షి సామేత ఏకాంబర్ నాథ్ స్వామి ఆలయ 7వ వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజానికి ఆధ్యాత్మిక దిశను, సాంస్కృతిక గుర్తింపును అందించే కేంద్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు భక్తుల్లో ఐక్యతను పెంపొందించి, సామాజిక సమరసతను బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాయుడు, రవి, రాజా, బుజ్జి, భద్రయ్య, రాజు, దుబాయ్ శ్రీను, హరీష్, గిరి, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మేడి చంద్ర శేఖర్‌తో పాటు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలకు వేదిక సైన్స్ ఫెయిర్‌లు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:



సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట పరిధి మగ్దూమ్ నగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంచుతాయని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో విద్యా ప్రమాణాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె. జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, అజమ్, బ్రహ్మానంద చారి, ముంతాజ్ అలీ, నాగరాజ్, చంద్రశేఖర్, రాములు, ఖాదర్, గిరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, గడ్డమీది బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శ

ఆత్మకూరు: ఫిబ్రవరి 14, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పూజారి రాము తల్లి పూజారి మల్లికాంబ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శిం చేందుకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం వారి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని మల్లికాంబ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడి ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో వారు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కష్టసుఖాల్లో కలిసి ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. మల్లికాంబ సాధారణ జీవనశైలితో గ్రామంలో అందరికీ సన్నిహితురాలిగా నిలిచారని, ఆమె మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామస్థులకు కూడా తీరని లోటుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పైడి, గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, సాగర్, విశ్వేశ్వర్ రెడ్డి, నత్తి సుధాకర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు.

# ఉత్సవాలకు వేళాయె శివరాత్రికి ముస్తాబైన శ్రీ పశుపతినాథ్ ఆలయం





- నేటి నుండి జాతర ప్రారంభం
- నేడు శివపార్వతుల కళ్యాణం

ముధోల్: 14ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

భక్తులు కొంగు బంగారంగా కొలిచే ముధోల్ శ్రీ పశుపతినాథ్ శివాలయం మహాశివరాత్రికి రంగురంగుల విద్యుత్ దీపాల మధ్య ముస్తాబైయింది. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ని శ్రీ పశుపతినాథ్ శివలింగం గత 19సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణ ప్లాట్ల గుట్ట తవ్వకా ల్లో భారీ శివలింగం 2007 ఏప్రిల్ మా సంలో 2వ తేదీన తవ్వకాల్లో బయ టపడ్డాయి. కాకతీయ కాలం నాటి ఆలయం తవ్వకాల్లో బయటపడిందని ఆలయ మహిమా నిత్యం కలదని వయోవృద్ధులు తెలు పుతున్నారు. ఈ ఆలయంలో ప్రతీ సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు శివలింగానికి ప్రత్యేక పూజలతో పాటు జాతర జరుగుతుంది. గ్రామ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ జాతర కు ఆలయం విద్యుత్ దీపాలతో విరజిల్లుతుంది.ఈ జాతర కు తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా మహా రాష్ట్ర నుంచి సైతం భక్తులు తరలివస్తారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తులకు నమ్మకం.

**నేటి నుంచి జాతర ప్రారంభం**

మహా శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో నిర్వహించే అఖండ హరినామ సప్తహం ముగింపు తో పాటు జాతరను నిర్వహించడం జరుగుతుంది. ఏడు రోజులపాటు సప్తహంలో మహారాష్ట్ర నుండి భజన దిండులు హాజరై ప్రత్యేక కీర్తనాలు పారాయణం తోపాటు భక్తి భజనలు కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. శివలింగానికి దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

**నేడు శివపార్వతుల కళ్యాణం**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో శివునికి పంచగవ్య ప్రోక్షణ, లఘున్యాస, బిల్వార్చన,రుద్రాభిషేకం, అభిషేక పూజల తోపా టు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల లోపు శివపార్వతుల కళ్యా ణం మహోత్సవం జరపడం జరుగుతుందని, రాత్రి 11 గంటలకు నిషి పూజను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ తెలిపారు.

**మహా అన్నదానం**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలను చేపడ తారు. దీంతో ఆలయంలో శివరాత్రి మరుసటి రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి మండల కేంద్రమైన ముధోల్ తో పాటు బాసర, బైంసా, లోకేశ్వరం, కుంటాల, కుబీర్‌తో పాటు పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు.

# డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో ఆకట్టుకున్న అకాడమిక్ ఫెయిర్

**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక)**

జహీరాబాద్ పట్టణంలోని స్థానిక డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ నిర్వహించారు. అకాడమిక్ ఫెయిర్ అంటే విద్యార్థులు తమ అభ్యాసం విమర్శనాత్మక ఆలోచన మరియు విషయ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ప్రాజెక్టులు పరిశోధన మరియు సృజనాత్మక పనిని ప్రదర్శించే విద్యా కార్యక్రమం ఈ కార్యక్రమాలు ఆచరణాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహిస్తాయి ఇంటర్ డిసిప్లినరీ అధ్యయనాలను ప్రోత్సహిస్తాయి మరియు విద్యా సామాజిక మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందిస్తాయి.

**విద్యా ఉత్సవాల ముఖ్య అంశాలు**

ఉద్దేశ్యం విద్యార్థుల అభ్యాసాన్ని హైలైట్ చేయడం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మరియు కంఠస్థం చేయడం కంటే పరిశోధన నైపుణ్యాలను పెంపొందించడం. దృష్టి కేంద్రాలు ప్రాజెక్టులు తరచుగా సైన్స్ సామాజిక అధ్యయనాలు కళ మరియు సాంస్కృతిక వారసత్వంతో సహా విభిన్న విషయాలను కవర్ చేస్తాయి కొన్నిసార్లు వినూత్న అభ్యాసం లేదా ప్రపంచ దృక్పథాలు వంటి ఇతివృత్తాలతో సమలేఖనం చేయబడతాయి. కార్యకలాపాలు ప్రదర్శనలు సాధారణంగా పరిశోధన ప్రదర్శనలు పని నమూనాలు మరియు ఇంటరాక్టివ్ ప్రదర్శనలను కలిగి ఉంటాయి లక్ష్య ప్రేక్షకులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు కొన్నిసార్లు బాహ్య న్యాయనిర్ణేతలు ప్రాజెక్టులను మూల్యాంకనం



చేయడానికి లేదా వీక్షించడానికి హాజరవుతారు. ప్రయోజనాలు సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది పాఠశాల పనిని వాస్తవ ప్రపంచ అనువర్తనాలకు అనుసంధానిస్తుంది మరియు విద్యార్థులు మరియు సమాజం మధ్య సంబంధాన్ని బలోపేతం చేస్తుంది విద్యార్థులు తమ మేధో వికాసాన్ని ప్రదర్శించడానికి వేదికలను అందించడంలో మరియు నేర్చుకోవాలనే అభిరుచిని పెంపొందించడంలో ఈ ఉత్సవాలు చాలా ముఖ్యమైనవి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో జూపల్లి రాజకీయ ఎత్తుగడలు సక్సెస్ 17 సీట్లతో చైర్‌పర్సన్ పీఠం కైవసం

- షేర్ క షేర్ షేర్ బాధ్యత నినాదం ఫలితం
- ఎమ్మెల్యే మార్గదర్శకం మంత్రి విధానాలతో జూపల్లి ప్రజాసేవ
- "నేను చేసిన మంచి పనులను ప్రజలు నమ్మి గెలిపించారు జూపల్లి నాయకత్వం.

**అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక.**

అశ్వరావుపేట మున్సిపల్ రాజకీయాల్లో జూపల్లి వర్గం అమలు చేసిన వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడలు ఘన విజయాన్ని సాధించినట్లు స్థానిక రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "అశ్వరావుపేట అడ్డాడ జూపల్లి గడ్డ" అనే నినాదంతో సాగిన రాజకీయ ప్రయాణం తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టమైన ప్రభావాన్ని చూపిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా "షేర్ క షేర్ షేర్ బాధ్యత" అనే భావనతో కార్యకర్తలు, సామాజిక వర్గాలు, యువ నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో ముందుకు సాగిన రాజకీయ వ్యూహం జూపల్లి వర్గానికి బలమైన పునాది వేసిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తిగత ఆధిపత్యం కంటే సమూహ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక స్థాయిలో పటిష్టమైన రాజకీయ నిర్మాణం ఏర్పడిందని నాయకులు చెబుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గెలుపు లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందించిన మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందని పార్టీ నాయకులు తెలిపారు. ఎన్నికల వ్యూహాలు, కార్యకర్తల సమీకరణ, వార్డు స్థాయి సమన్వయం వంటి అంశాల్లో ఆయన సూచనలు విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అమలు చేస్తున్న రాజకీయ విధానాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించడం ద్వారా జూపల్లి వర్గం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకుందని నాయకులు వెల్లడించారు. అభివృద్ధి, సేవా కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టడం ఎన్నికల విజయానికి ప్రధాన కారణంగా నిలిచిందని అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జూపల్లి నాయకత్వం అశ్వరావుపేట మున్సిపాలిటీలో మొత్తం 17 సీట్లను కైవసం చేసుకుని చైర్‌పర్సన్ పీఠాన్ని అధిరోహించడం స్థానిక రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమీకరణ, సామాజిక వర్గాల సమన్వయం, ఎన్నికల వ్యూహాల సమర్థ అమలు విజయానికి ప్రధాన కారణమయ్యాయని అనుచరులు తెలిపారు. ఈ సందర్భంగా జూపల్లి రమేష్ మాట్లాడుతూ, "ప్రజల కోసం చేసిన మంచి పనులను గుర్తించి నన్ను గెలిపించారు. ప్రజా సేవే మా లక్ష్యం" అని



పేర్కొన్నట్లు అనుచరులు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు. జూపల్లి వర్గం రాజకీయ గ్రౌండ్ స్ట్రెంగ్త్‌ను చూసి ప్రత్యర్థి వర్గాలు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయని స్థానికంగా చర్చ సాగుతోంది. వార్డు స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు సమన్వయంతో పనిచేయడం విజయానికి కీలక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి, అశ్వరావుపేటలో జూపల్లి వర్గం అమలు చేసిన రాజకీయ వ్యూహాలు ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో అధ్యయన అంశంగా మారాయని మున్సిపాలిటీ ప్రజానికం అభిప్రాయపడుతోంది.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో డీఎస్పీ

- ఆదినారాయణ సందర్శన
- ఆలయానికి విచ్చేసిన డీఎస్పీకి ఘన స్వాగతం
- భక్తి వాతావరణంలో కొనసాగుతున్న ఉత్సవాలు

**అశ్వరావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక.**

శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక ఉత్సవాల సందర్భంగా శనివారం డీఎస్పీ ఆదినారాయణ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న డీఎస్పీ ఆది నారాయణకు ఆలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు, ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ఈవో రమణ తదితరులు ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభ స్వాగతంతో ఆలయానికి ఆహ్వానించి, దేవాలయ సంప్రదాయాల ప్రకారం దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, డీఎస్పీ ఆలయ ఉత్సవాల విజయవంత నిర్వహణకు నిర్వాహకులను అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని



ఆయన తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ప్రాంతీయ భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతూ స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

**మంగపేట,ఫిబ్రవరి,14(తెలంగాణ పత్రిక)**

బోడ ముత్తయ్య, గౌరమ్మ జ్ఞాపకార్థం తిమ్మంపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వారి మనుమలు బోడ శివయ్య, సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని,యువత మంచి మార్గంలో నడవడానికి తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య,మండల నాయకులు మైప లాలయ్య,బసారికారి హరికృష్ణ, చిన్నపెల్లి నరసింహారావు, బసారికారి నాగార్జున్,దుర్గం శివప్రసాద్,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టోర్నమెంట్‌లో విజేత జట్టుకు 5,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు 1,000 నగదు



బహుమతి, బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుకు 500 నగదు బహుమతి అందజేస్తారు.

# మహాశివరాత్రి ఉత్సవంలో దక్షిణ కాశీలో ఉచిత ఆరోగ్య క్యాంపులు



**భిక్కనూరు ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీసిద్ధరామేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ విద్యా మేడం గారి ఆదేశాల మేరకు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా టెంపుల్ వద్ద మూడు రోజులు (14, 15, 16) ఉచిత ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తున్నారు. భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దివ్య పర్యవేక్షణలో షిఫ్టులవారీగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు సేవలు అందిస్తున్నారు.పర్వదినంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని గమనించిన అధికారులు, భక్తుల సౌకర్యార్థం ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స అందించేలా ఏర్పాట్లు చేశారు.ఈ రోజు మొదటి రోజు క్యాంపులో హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఆశా కార్యకర్తలు స్వరూప, అనురాధ తమ సేవలు అందించారు. భక్తుల నుంచి మంచి స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమం గ్రామస్థులకు మరింత ఆరోగ్య సేవలు అందించడంలో మైలురాయిగా నిలిచింది.

# మంచి మనిషిని కోల్పోయాం: మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)**

మంచి వ్యక్తిత్వం మనసున్న మనిషిని కోల్పోయామని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రణబోతు బిక్షమారెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన మనిషిని కోల్పోవడం బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిచారు అనంతరం అదే గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కూడా అనారోగ్య కారణంగా మరణించడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య తవణం వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న జానిమియ రామ నరసయ్య ఖాసిం పుల్లయ్య సంజీవరెడ్డి వెంకట రాములు వెంకటేశ్వర్లు జమాల్ సాహెబ్ నాగుల్ మీరా క్రాంతి కుమార్

# గంభీరావుపేటలో సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులతో కలిసి 50శాతం సబ్సిడీపై మంజూరైన ట్రాక్టర్ కల్టీ వెటర్లు, బ్రష్ కట్టర్, స్ప్రేయర్ వ్యవసాయ పనిముట్లు కల్తి వెటర్స్ 2 తైవాన్ స్పియర్ 1 బ్రష్ కట్టర్ 2 రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో అన్నదాతల పాత్ర మరవలేనిదని రైతులను ఆదుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మండల అధ్యక్షుడు హమీద్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వ్యవసాయ అధికారి సలావుద్దీన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ప్రభాకర్ రాజానర్సు వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్ ముకుంద ప్రవీణ్ తోపాటు లబ్దిదారులు మండల గ్రామ స్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదియోగి విగ్రహావిష్కరణ మహోత్సవం.

– అడికేష్ లింగమయ్య దేవస్థాన ఆలయ ఆవరణలో




కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14.

కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామములోని గన్నారం శివారులో నూతనంగా నిర్మించబడిన శ్రీ అడిగేష్ లింగమయ్య దేవస్థాన ఆవరణలో ఆదియోగి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ఆలయం వద్ద ఆలయ నిర్మాణ దాత ఆలయ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణ దంపతుల చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుచున్నారు. కావున ఉమ్మడి మండలాల్లోని గ్రామ సర్పంచులు భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) జాతర

భిక్కనూరు ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తిప్పాపురం గ్రామ సమీపం లో గల శ్రీమల్లికార్జున (స్వామి) (మల్లన్న) జాతర కు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు దేవాలయ కమిటీ యాదవ సంఘం తిప్పా పూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ దేవాలయం యొక్క ప్రాముఖ్యత మల్లన్న స్వామి ఆలయ ఆవరణలో నీటి చెలిమే రావడం ఈ గుడి ప్రత్యేకత కలదు, తేదీ14 మొదలుకొని 15 ఆదివారం రోజు సాయంత్రం 6 గంటలకు గంపలు వెళ్లడం ఊరేగింపు కార్యక్రమం 16 సోమ వారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మల్లన్న కళ్యాణం తీర్థ ప్రసాదాలు, భక్తుల సౌకర్యం కోసం అన్న ప్రసాదం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం ప్రతినిధులు తెలిపారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులకు సత్కారం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్, ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల నూతన అధ్యక్షులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అభినందించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బషీర్, ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సజీద్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా,వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్‌హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బషీర్, సజీద్‌లకు అలాగే వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసి యేషన్‌ల పాత్ర కీలకమని, ప్రజలుప్రతినిధుల సమన్వయంతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు.

## సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా కూన వనిత.. వైస్ చైర్మన్ గా షేక్ షఫీ యోదిన్

సంగారెడ్డి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...




సంగారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్, మరియు వైస్ చైర్మన్ అభ్యర్థులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి శనివారం ప్రకటిం చారు. 23 వ వార్డు కౌన్సిలర్ కూన వనితను చైర్మన్ అభ్యర్థిగా, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ షఫీ ను వైస్ చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈనెల 16న జరిగే ఎన్నికల్లో వీరిని గెలిపించాలని ఆయన కోరారు. గెలిచిన అభ్యర్థుల్లో ఎవరైనా అటు ఇటు జారిపోయే ప్రయత్నం చేసిన ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ యువ నాయకునికేనా

– పట్టణ రాజకీయాల్లో ఉత్కంఠడ బుషిపాక వాసు పేరు పై జోరుగా చర్చలు

చండూరు, ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



చండూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి పుర పీఠాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విజయంతో పట్టణ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇప్పటికే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కోడి శ్రీనివాసులు పేరు ఖరారైన నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి వైస్ చైర్‌పర్సన్ పదవిపై నిలిచింది. ఈ పదవి యువ నాయకుడికే దక్కుతుందా అనే అంశంపై పట్టణ ప్రజల్లో విస్తృత చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో గెలిచిన కౌన్సిలర్లలో రెండో వార్డుకు చెందిన యువ అభ్యర్థి బుషిపాక వాసు పేరు బలంగా వినిపిస్తోంది. అతి చిన్న వయసులోనే కౌన్సిలర్‌గా గెలుపొందిన వాసు, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన యువ నాయకుడు కావడం విశేషం. అతని తల్లి గ్రామ పంచాయతీ స్లిపర్ పని చేసి కుటుంబాన్ని పోషించిందని, ఎంతో కష్టపడి తనను చదివించిందని వాసు భావోద్వేగంగా పేర్కొన్నారు. పేదరికాన్ని జయించి ప్రజా సేవా రంగంలోకి అడుగుపెట్టిన వాసు, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ ప్రస్థానం విషయానికి వస్తే, బుషిపాక వాసు మొదట ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. సామాజిక అంశాలపై చురుకుగా స్పందిస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ పట్టణ అధ్యక్షుడుగా పనిచేసి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తన విజయంలో కోడిగిరి బాబు, కోడి బ్రదర్స్ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు కీలక పాత్ర పోషించాయని వాసు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, అండదండలు ఉండటం వల్లే తాను వార్డ్ కౌన్సిలర్‌గా గెలుపొందానని కృతజ్ఞతలు తెలిపారు. అతి చిన్న వయసులో ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. వైస్ చైర్‌పర్సన్ పదవి యువ నాయకుడికి ఇవ్వాలనే అభిప్రాయం పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. యువతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాలనలో కొత్త దృక్పథం వస్తుందని, పట్టణ అభివృద్ధికి కొత్త ఆలోచనలు, చురుకుదనం దోహదం చేస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. బుషిపాకా వాసు వంటి సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన నాయకుడికి అవకాశం ఇస్తే సామాజిక సమతుల్యతకు కూడా దోహదం అవుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు.ఈ విషయంపై వాసు స్పందిస్తూ, "నాకు ఏ పదవి వచ్చినా అది ప్రజల ఆశీస్సుల ఫలితం. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు, కోడిగిరి బాబు గారి అండదండలు ఉంటే ఏ బాధ్యతనైనా సమర్థంగా నిర్వహించగలను. నాకు పదవి కంటే ప్రజా సేవే ముఖ్యం" అని తెలిపారు. తన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అంతర్గత చర్చల అనంతరం వైస్ చైర్‌పర్సన్ పదవిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. యువ నాయకుడికి అవకాశం కల్పిస్తే చండూర్ మున్సిపాలిటీలో కొత్త రాజకీయ సంస్కృతి ఆవిర్భవించవచ్చని విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ పదవిపై ఉత్కంఠ నెలకొన్న వేళ, యువ నాయకుడు బుషిపాక వాసు పేరు ప్రధానంగా వినిపించడం పట్టణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

# నర్సంపేట మునిసిపల్ చైర్మన్‌గా గౌడ్ ను నియమించాలి

– మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గంలో బీసీ లో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని మునిసిపల్ చైర్మన్ పదవిగా నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొక్కిదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో మోకుదెబ్బ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 వేలకు పైగా గౌడ కులస్తులన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యధికముగా సర్పంచ్ లు గౌడ కులస్తులు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలవడం జరిగిందన్నారు.నియోజకవర్గ కేంద్ర మైన నర్సంపేట మునిసిపల్ చైర్మన్ గా గౌడ కులస్తుని నియమించడం వల్ల రాబోయే ఎం పిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతుతో మెజారిటీ స్థానాలు గెలుపుకు గౌడ సంఘం మద్దత్తు తెలుపుతుందన్నారు.ఈ నెల 16 న జరిగే నర్సంపేట మునిసిపల్ చైర్మన్ ఎన్నికలో గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులుసొల్తీ సారయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జనగాం మల్లికార్జున్ గౌడ్, పుల్లూరి కుమారస్వామి గౌడ్, పోశాల రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సేవా సమితి ఆధ్వర్యంలో మాన్నూర్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో




తిరుమల సేవా సమితి ఆధ్వర్యంలో మాన్నూర్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కామా ప్రభాకర రావు గారు హాజరయ్యారు. అలాగే మాన్నాడు స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.జె.సి. కృష్ణ గారు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మిరియాల బాలశౌరి, గుడ్ల శ్రీనివాస్, పి. రామారావు, వేణుగోపాల్ తదితరుల సమక్షంలో పదో తరగతి విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అతిథులు సూచించారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు సేవా భావాన్ని ప్రతిబింబించింది.

# తప్పుడు కేసుల గతిశీలత పై జాతీయ సదస్సు

– వేదిక కానున్న గీతం అనుబంధ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ

– పత్ర సమర్పణకు ఆహ్వానం

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ–కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ 'తప్పుడు కేసుల గతిశీలత (డైనమిక్స్)' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సమావేశాన్ని ఈ ఏడాది ఆగస్టు 21-22 తేదీలలో నిర్వహించనున్నట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, విధాన నిర్ణేతలు, పౌర సమాజ నిపుణులు కలిసి 'తప్పుడు కేసులు' అని పిలువబడే ఆరోపణల యొక్క చర్చ, చరిత్ర, అనుభవాలు, సామాజిక ప్రభావాన్ని పరిశీలించనున్నారు. ప్రత్యేకించి లింగం, చట్ట అమలు పద్ధతులు, ప్రజా అవగాహనలపై దృష్టి సారించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమం చట్ట దుర్వినియోగం కథనం, న్యాయ వ్యవస్థలపై దాని ప్రభావాలు, దాని విస్తృత సామాజిక పరిణామాలపై ఆధారాల సహిత సంభాషణను పెంపొందించడం, ఇతర అధికార పరిధి నుంచి తులనాత్మక అంతర్దృష్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ సమావేశంలో ఔత్సాహికులు పరిశోధనా పత్రాలను సమర్పించవచ్చని తెలియజేశారు. అమూర్త పత్రాలను (సారాంశాలను) ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని, ఎంపిక చేసిన వాటిని మార్చి 5 నుంచి 14వ తేదీల మధ్య ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించాలని, వాటిపై తుది అంగీకారాన్ని మార్చి 20 లోగా తెలియజేస్తామన్నారు. ముసాయిదా (డ్రాఫ్ట్) పత్రాలను మే 15 లోగా సమర్పిస్తే, వాటిపై అభిప్రాయాన్ని జూన్ 15 లోగా తెలియజేస్తామని, సవరించిన తుది పత్రాలను ఆగస్టు 1 లోగా సమర్పించాలని స్పష్టీకరించారు. ఈ సదస్సు హైదరాబాదులోని కౌటిల్య ప్రాంగణంలో జరుగుతుందన్నారు. భారతదేశం నుంచి పత్ర సమర్పణ చేసేవారు వ్యక్తిగతంగా పాల్గొనవచ్చని, అంతర్జాతీయ స్కాలర్లకు పరిమిత ఆన్ లైన్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. పరిశోధనా పత్రాలను conference@kspp.edu.inకు పంపవచ్చని, అదే మెయిలు ద్వారా ఇతర వివరాలు కూడా తెలుసుకోవచ్చని సూచించారు.

# ఉన్నత విద్య సంస్థలో యుజిసి సమానత్వ నిబంధనలను తక్షణమే అమలు చేయాలి

**– విశ్వవిద్యాలయంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలి..**

**– ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు.ఎస్.రజినీకాంత్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతతో విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ చదువులకు దూరమైన పరిస్థితి ఉంది కుల వివక్షతను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అన్నారు అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహానికి సంబంధించిన యుజిసి నిబంధనలను విద్యార్థులు సామాజికంగా అణగారిన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా సాగించిన పోరాట ఫలితంగా వెలువడిన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల కులవ్యక్షతకు ఎదుర్కొని మరణించడం జరిగింది. ఎంతోమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతను ఎదుర్కొంటున్నారు. కావున ప్రభుత్వం పకడ్బందీగా నిబంధనలను అమలు చేయాలి యూజీసీ నివేదిక ప్రకారం 118 శాతం కుల వివక్షపై ఫిర్యాదులు పెరిగినాయి ఈ వివక్షత వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లకుండా ఆరు శాతం తగ్గాయి అని అన్నారు. అన్ని విశ్వ విద్యాలయాల్లో రోహిత్ వేముల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రానున్న రోజుల్లో హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బిల్ దేశంలో అమలు అయితే పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఇంకా వివక్షతకు ఎదుర్కొంటారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం 2020 ఐదు సంవత్సరాలు గడుస్తుంది ఈ ఐదు సంవత్సరాల్లోనే సంఘ్ పరివార్ అరాచకాలు పెరిగినయి టిస్ సెంట్రల్ యూనివర్సిటీ దళిత పరిశోధకుడి పై దాడి,ఇలా రోజు రోజుకు విద్యాలయాలలో వివక్షతో దాడులు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సమాజాన్ని సమాజాన్ని కుల ఆధారంగా విభజించే మనువాద సిద్ధాంతాలను వేగంగా రుద్దుతుంది. ఈ మధ్యకాలంలో వి బి సి ఏ బిల్లును తీసుకరవడమే ఉదాహరణ. విద్యాలయాల్లో వివక్ష తకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్,ఉపాధ్యక్షులు మనోజ్, సంజన, శివ పాల్గొన్నారు.

# భీరంగూడ గుట్టలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం





**– 5 లక్షల మందికి పైగా భక్తుల రాకకు అంచనా విస్తృత ఏర్పాట్లు**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని భీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. దాదాపు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ శైవక్షేత్రం తెలంగాణ శ్రీశైలంగా భక్తుల విశ్వాసాన్ని పొందింది. నేటి నుండి 18వ తేదీ వరకు మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రహోమాలు, శివకళ్యాణం, రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ పర్యవేక్షణలో మహోత్సవాల ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డీసీపీ, డీఎస్పీ సహకారంతో ప్రత్యేక క్యూలైన్లు, పార్కింగ్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేశారు. దాదాపు 5 లక్షల మందికి పైగా భక్తులు విచ్చేసే అవకాశమున్నందున తాగునీరు, ప్రసాదం పంపిణీ, వైద్య శిబిరాలు, విద్యుత్ దీపాలంకరణ, శుచీకరణ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ఈఓ శశిధర్ తెలిపారు. భక్తులు శాంతి భద్రతలను పాటిస్తూ వేడుకల్లో పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా? ఇదేనా ప్రజాపాలన

**– కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జక్కల్ శివారులోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో భోజనం సరిగా లేదని విద్యార్థులు రోడ్డుమీదకు వచ్చి ఆందోళన వ్యక్తం చేసిన ఘటనపై కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. విద్యార్థులు ఎంత ఆందోళన చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టే లేదని దుయ్యబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో గురుకులాలను దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని కూడా విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.రాష్ట్రంలో గురుకులాలు, పాఠశాలల్లో విద్యార్థులు తరచూ ఆందోళన చేయాల్సి వస్తోందని పేర్కొంటూ, "విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరు ఇదేనా ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన?" అని సూటిగా ప్రశ్నించారు. పాఠశాలలో చదువుకోవాల్సిన విద్యార్థులను రోడ్డుమీదకు తీసుకొచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. ఇన్ని సంఘటనలు జరిగినా రాష్ట్ర ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు.విద్యార్థులందరికీ అండగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,తరఫున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఎక్కడ విద్యార్థులకు అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని కంచర్ల రవి గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అరెల్లి వినయ్ కుమార్, కె విష్ణు, కె సిద్దార్థ, కె మణి శర్మ, కె జశ్వంత్, సాయి తేజ కె, కే వర్షిత్, తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**– టెన్త్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి**

**– మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక)



ఉన్నత విద్యలో రాణించే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహం బాలికలతో మాట్లాడారు. విద్యార్థినీ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉన్నత విద్య వారధి వంటిదని, విద్యార్థులకు కీలమైన పదో వార్షిక పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇందుకు విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షల్లో రాణించాలన్నారు. వార్షిక పరీక్షకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, అత్యంత కీలకంగా మారిన ఈ కొద్ది రోజులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు అవగాహనతో ప్రణాళికాబద్దంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆయన సూచించారు. గణితంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశాలు ఎక్కువన్నారు. అయితే చాలా మంది విద్యార్థులు గణతశాస్త్రమంటేనే బెంబేలెత్తిపోతుంటారని, విద్యార్థులు భయాన్ని వీడి గణితంపై శ్రద్ధ పెట్టాలన్నారు. సూత్రాలతో సాధన చేస్తే గణితంలో ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల కోసం కష్టపడి చదివాలని ఆయన కోరారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధిస్తే నగదు రివార్డుతోపాటు బట్టలు అందజేస్తానని హామీ ఇచ్చారు.

## హంగార్గలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహం.



పోతంగల్ తెలంగాణ పత్రిక పిబ్రవరి 14.

పోతంగల్ మండలంలోని హంగర్గ బీసీ కాలనీ హనుమాన్ ఆలయం వద్ద అఖండ హరినామ సప్తహం భక్తి శ్రద్దలతో కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య మహారాజ్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశించి ప్రవచనం ఆనందించారు. యువత భక్తి మార్గంలో నడవాలని, ముఖ్యంగా తల్లీ తండ్రులను గౌరవించాలని సూచించారు. భగవతారాధన చేసే వారిపై ఎటువంటి చెడు ఏమీ చేయలేవని, శత్రుబాధలు, రుణబాధలు ఉండవన్నారు. అనంతరం భక్తులు చైతన్య మహారాజ్‌కు శాలువ పులమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ గ్రామ యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో మహాశివరాత్రి వేడుకలు.



రాయికల్ ఫిబ్రవరి 14(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట శ్రీ రాజ రాజేశ్వర నాగాలయం లో మహాశివరాత్రి జాతర ఘనంగా నిర్వహించానున్నట్లు ఆలయ ఇఓ విక్రమ్ గౌడ్,చెర్మన్ దానవేని రాము లు అన్నారు . నేటి నుండి 15-02-2026 మహాశివరాత్రి రోజునా సాయంత్రం 4-35 నిమిషాలకు స్వామి కళ్యాణం, శివరాత్రి జాగరణ సమయంలో సంస్కృతిక కార్యమాలు నిర్వహించిగా , తేది :16-02-2026 నాడు రుద్రాభిషేకం,నవగ్రహా హోమము మరియు తేది 17-02-2026 నాడు మధ్యాహ్నం 12 గంటల సమయనికి రథోత్సవం కార్యక్రమానికి వచ్చే భక్తులకు త్రాగు నీరు, తదితర మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ,వైద్యశాఖ ద్వార వైద్య శిభిరంతో పాటు అంబులెన్స్ అందుబాటులో ఉంటుంది అని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు నడుస్తోందని, దేవాదాయ ధర్మాదాయ,మండల పరిషత్, పోలీస్,విద్యుత్,ఫైర్ తదితర శాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ శివశంకర దేవాలయంలో వార్షికోత్సవము పూర్ణాహుతి

**– అన్న ప్రసాద వితరణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



శ్రీ శివశంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్‌లో వార్షికోత్సవం పూర్ణహుతి సందర్భంగా అన్న ప్రసాద వితరణ జరిగింది ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి బిక్షపతి ఈశ్వర్ శ్రీను మధు విజయ్ ప్రశాంత్ పవన్ భవాని సంతోష్ శ్రవణ్, చోల్లేటి పురుషోత్తం, బ్రహ్మ చారి, శ్రీధర చారి పాలేర్ల సుగ్రీవ, గోపి చరంజీవి, పాలకూర్ష దిలీప్,తీగ విట్టల్ రావు,గొంది ప్రశాంత్ రెడ్డి గౌతమ్, బాలరాజ్, జగనాథ్, కృష్ణరెడ్డి,గాడిలా సందీప్ చారి కిషన్ గౌడ్,జగన్,నర్సింహా రెడ్డి అభిరామ్,సత్తి రెడ్డి,శశిధర్, నవీన్ ముడుగొండ రవి శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి, రావు నర్సింగ్ రావు మహేష్ జగన్ బిక్షపతి రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి,బందరపు నగేష్ గౌడ్,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవాని శంకర్ లక్ష్మణ్ సంతోష్, కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్, యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## పెద్ద చెరువు సుందరీ కరణ కొరకు 30 కోట్లు మంజూరు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ కొరకు 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి నాచారం డివిజన్ పుర ప్రముఖులు హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొందర్లోనే చెరువులో ఉన్న నీటిని మొత్తం బయటికి పంపించి పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. రాబోయే రోజుల్లో నాచారంలో దోమల సమస్యకు పూర్తిగా నిర్మూలించనున్నట్లు తెలియజేశారు అలాగే పటేల్ కుంట చెరువులు కూడా ఖాళీ చేసి కూడిక తీత పనులు తొందరలోనే ప్రారంభిస్తామని తెలియజేశారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ భూపాల్ రెడ్డి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ జయరాజ్ రామ్ కోటేశ్వరరావు యాదగిరిరెడ్డి కిషన్ సుభాస్కర్ బాల్రెడ్డి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వాలెంటెన్స్ డే సందర్భంగా ఆన్లైన్ మోసగాళ్ల కుచ్ లో పడకండి జిల్లా ఎస్పీ



సంగారెడ్డి ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

వాలెంటెన్స్ డే సందర్భంగా సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పి పరశు పంకాజ్ సూచించారు. నకిలీ గిఫ్ట ఓచర్లు, ఆకర్షణీయమైన డేటింగ్ యాప్ ఆఫర్లు పేరుతో రోమన్స్ స్కాములకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. తెలియని వ్యక్తులు పంపి షాపింగ్ లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దని కోరారు. అనుమానం వస్తే వెంటనే 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## శాంతిని పెంచాలి ప్రేమను పంచాలి

**– వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్యానగర్ నందు, ఫాదర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పి పి హెచ్ చర్చి 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతిని పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలి మనుషుల మధ్య ద్వేషం పోవాలని అందరూ ప్రేమను పంచుకుంటూ సోదరభావంతో జీవించాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి సర్కార్లో ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి గవర్నమెంట్ స్కీమ్ మీ ఇంటికి వచ్చి ఇప్పిస్తామని కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని చెప్పడం జరిగింది ఫాదర్ రవీందర్ రెడ్డి సారథ్యంలో గత 20 ఏళ్లుగా ఈ చర్చి సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకలో చర్చి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# వీర జవాన్లకు నివాళిగా మాతృశ్రీ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక

2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తూ, శనివారం మాతృశ్రీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ మరియు యువ చైతన్య దీపం స్వచ్ఛంద సంస్థలు సహకరించాయి. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సెంటర్ సాంకేతిక సహాయంతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మాతృశ్రీ హాస్పిటల్ వైద్యులు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో యువ చైతన్య దీపం ఫౌండేషన్ చైర్‌పర్సన్ శేఖర్ సేనాధిపతి, లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు గోగికర్ శ్రీనివాస్, తీగల వెంకటేశ్వర రావు, కోశాధికారి డాక్టర్ కోయినేని ప్రవీణ్, గడప రఘుపతిరావు, నవీన్ లకావత్, యువ చైతన్య దీపం స్వచ్ఛంద సంస్థ నియోజకవర్గ ఇంచార్జ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. వీర జవాన్ల త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ



రక్తదాన శిబిరం సామాజిక సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన వారందరికీ నిర్వా హకులు కృతజ్ఞతలు తెలిపారు.

# నల్ల చెరువు తరహాలో నాచారం చెరువు అభివృద్ధి

**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**– ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మదముల పరమేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**
**– రూ.30 కోట్ల నిధులు మంజూరు**
**– సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**
**– అకిటి ఆగం రెడ్డి చిలుకనగర్ డివిజన్ ఇంచార్జి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నల్ల చెరువు తరహాలోనే నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువును అభివృద్ధి చేయనున్నట్లుగా చిలుకానగర్ బీరప్పగడ్డ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి రూ.30 కోట్ల నిధులు కూడా మంజూరు అయినట్లుగా చెప్పారు. ఈ నిధులతో చెరువు, సుందరీకరణ పనులను చేపట్టనున్నట్లుగా తెలిపారు. నాచారం హెచ్ఎంటీ నగర్ చెరువు అభివృద్ధికి రూ.30 కోట్ల నిధులను మంజూరు చేయించిన సీఎం రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి శనివారం కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు



మిఠాయి పంపిణీ చేశారు త్వరలోనే నాచారం ఎర్రకుంట చెరువు, రామంతాపూర్ లోని చిన్న, పెద్ద చెరువులను, కాప్రా చెరువును సైతం అభివృద్ధి, సుందరీకరణ చేయనున్నట్టుగా సందర్భంగా వారు తెలిపారు కార్యక్రమంలో చిలుకంగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులూ కొంపల్లి బాలరాజ్ నల్లవెల్లి మహేందర్ సందీప్ భూషణ్ అమర్ మంచాల రఘు గండికోట గణేష్ శంకర్ శ్రీరాములు జగదీష్ గీత అంజయ్య జంగయ్య ఫహీమ్ రాధాకృష్ణ సత్యం సోను గౌడ్ లడ్డు డేవిడ్ పిట్టల సాయిలు కిరణ్ సోనా జైనబ్ బేగం రిజ్వానా బేగం అరిఫా బేగం షహీన్ బేగం సుల్తాన్ బేగం సబియా తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో గ్రామానికి ముఖద్వారం నిర్మించిన సర్పంచ్ షాబుద్దీన్

సదాశివపేట,ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక

సదాశివపేట మండలంలోని మేలగిరిపేట గ్రామానికి గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ తన సొంత డబ్బులతో భవ్యమైన ముఖద్వారాన్ని నిర్మింపజేశారు. గ్రామానికి వచ్చే వారికి సరైన గుర్తింపు బోర్డు, ముఖద్వారం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ముఖద్వారాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, భవిష్యత్తులో గ్రామంలో మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకోసం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో పాటు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం రోజున గ్రామ ముఖద్వారాన్ని సర్పంచ్ షాబుద్దీన్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, యాదుల్, పెంటయ్య, పంచాయతీ కార్యదర్శి రాములు, రామ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాన్ రెడ్డి, సంజీవరెడ్డి, రియాజ్, మహేందర్ రెడ్డి,




మాణిక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, టేకురి కిష్టయ్య, రత్నయ్య, మల్లేశం, సంగయ్య, చంద్రయ్య, ప్రభు, నగేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి పట్ల సర్పంచ్ చూపుతున్న చొరవను గ్రామస్తులు హర్షిస్తూ అభినందించారు.

## కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన ఎంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య

**– నిస్వార్థ రాజకీయ నాయకులు ప్రజల తరఫున పనిచేసే నాయకులు రావాలి**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో వడ్లూరి వెంకన్న నివాసములు కామ్రేడ్ ఎం సిపిఐయు పార్టీ నేత రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాలుగో వర్ధంతి రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈరోజు కామ్రేడ్ వడ్లూరి వెంకన్న శాఖ కార్యదర్శి అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది ,మొదట కామ్రేడ్ తాండ్ర కుమార్ రెడీమేడ్ స్తూపం ఏర్పాటు చేసి ఆయన పోటువకు పువ్వులతో నివాళులర్పించినది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కామ్రేడ్ తాండ్ర కుమార్ గూడులేని నీడలేని బడుగు బలహీన వర్గాలకు హైదరాబాద్ శేరిలింగంపల్లి మియాపూర్ సికింద్రాబాద్ పేదల కోసం బస్తీలు నిర్మించి వందలాది ఎకరాల భూమి ప్రజలకు దక్కే విధంగా ఆయన పోరాడినాడు ఈ పోరాటాన్ని అణచటానికి బూర్జ్వవా పార్టీలైన టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు



ఆయనపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధం జైలు జీవితం గడిపిన మహనీయుడని బూర్జ్వవా పార్టీల నిర్బంధాలను లెక్కచేయకుండా కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వాన సమ సమాజం సోషలిజం కమ్యూనిజం లక్ష్యంగా సిద్ధాంత రాజకీయ అవగాహనతో పోరాడిన మహా నాయకుడని ఈ రోజుల్లో స్వార్థంతో వివిధ పార్టీల్లో పనిచేస్తున్న నాయకులు కోట్లాది రూపాయలు వందలాది ఎకరాలు ప్రజలకు చెందాల్సిన భూమి తమ అధీనంలో ఉంచుకుంటున్నారు. కానీ కామ్రేడ్ తాండ్ర కుమార ప్రజల కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా వందలాది ఎకరాలు ప్రభుత్వ భూమి పేదలకు నివాసాలు ఏర్పాటుచేసిన నాయకుడు. నిస్వార్థ పరుడు ప్రజల కోసం పనిచేసిన నాయకుడు అని సంతోషం వ్యక్తం చేశారు, మహానీయడు వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ పూల తో నివాళులర్పించినారు, బూర్జవ రాజకీయాలు కమర్షియల్ డబ్బు కోసం సంపాదన కోసం రాజకీయ నాయకులు పుట్టుకొస్తున్నారు ప్రజాస్వామ్య ప్రజల హక్కుల కోసం పనిచేసే నాయకులు ఈ రోజుల్లో ముందుకు రావడం లేదని ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజల తరఫున పని చేసే పార్టీలు కనిపించే పరిస్థితులు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు యువత ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వెంకన్న సభ్యులు అయితే సూరయ్య మిరాల చిన్న సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకి పరిమితమైన చారిత్రక దేవాలయం

నంగునూరు, ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక);

అద్భుత శిల్పకళా సంపదతో రాష్ట్రకూటులు, కాకతీయుల కాలంలో నిర్మితమైన దేవాలయం కేవలం మహాశివరాత్రి ఉత్సవాలకు మాత్రమే పరిమితమవుతోంది. కాకతీయుల కాలంలో మతసామరస్యానికి చిహ్నంగా మిగిలిన రాజరాజేశ్వరి దేవాలయం నిరాదరణకు గురవుతోంది. కాకతీయుల చిత్ర కళా నైపుణ్యానికి అద్దం పట్టే (సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగలోని) రాజరాజేశ్వరి దేవాలయాన్ని ఇప్పటికైనా పట్టించుకోకపోతే అపురూప శిల్పకళా సంపద కాలగర్భంలో కలిసిపోతుంది. ఒకప్పుడు భక్తుల ఓం నమఃశ్శివాయ నినాదాలతో నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా విలసిల్లిన దేవాలయం నేడు శివరాత్రి ఉత్సవాలకు మాత్రమే పరిమితమవుతున్నది. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణం గల ఎత్తైన రాతిగుట్టపై రాష్ట్రకూట రాజుల కాలంలో నిర్మితమై కాకతీయుల కాలంలో అద్భుత శిల్పకళా సంపదతో అభివృద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయం ఆ కాలంలో భక్తజనంతో కిటకిటలాడేదని చరిత్ర చెబుతోంది. వేములవాడ లోని రాజరాజేశ్వరి దేవాలయం తో సమానమైన ఆదరణను పొందినట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో ఈ ప్రాంత పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో 1964లో కొందరు శివ భక్తులు చందాలు పోగుచేసి తమ శక్తి మేరకు దేవాలయాన్ని పునరుద్ధరించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం నుంచి మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. క్రమంగా చందాలిచ్చే వారు కరవవటంతో బ్రహ్మోత్సవాల నిర్వహణ సైతం నామమాత్రంగా జరుగుతోంది. దేవాలయం ప్రాంగణంలోని ఉన్న ఇంట్లో పూజారులు నివాసం ఉంటూ ప్రతిరోజు పూజలు నిర్వహించేవారు. ఈ ప్రాంతాన్ని పాలించిన పాలకుల నిర్లక్ష్యం స్వాతంత్ర్య అనంతరం దేవాదాయ శాఖ ఈ దేవాలయాన్ని పట్టించుకోకపోవటంతో పూజారుల బతుకుదెరువు కష్టంగా మారింది. దీంతో పూజారులు దేవాలయం వద్ద ఉండటం లేదు. దేవాలయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో కొండపై రాష్ట్ర కూటరాజులు, చాళుక్యులు కాకతీయులు వేయించిన శాసనాలు ధ్వంసం అయ్యాయి. రాష్ట్రకూట రాజుల సామంతులుగా బోధన్, గంగాధర, వేములవాడలను రాజధానిగా చేసుకుని వేములవాడ చాళుక్యులు తెలంగాణ ప్రాంతాన్ని పాలించినట్లు శిలా శాసనాల వల్ల తెలుస్తోంది. సామాన్య శకం (సా.శ.) 945 వ సంవత్సరంలో ఈ ప్రాంతాన్ని రెండవ అమ్మరాజు పరిపాలించేవాడు. ఇతని పాలన అల్లకల్లోలంగా సాగటంతో రెండో యుద్ధమల్లుని కుమారులైన బాదవుడు(బద్దెగడు వాగరాజు), రెండో తైలుడు సా.శ.955 సంవత్సరంలో తిరుగుబాటు చేశారు. రాష్ట్రకూట రాజు మూడో కృష్ణుడి సహాయంతో బాదవుడు(బద్దెగడు వాగరాజు) అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. దీంతో రెండో అమ్మరాజు కలింగదేశానికి పారిపోయాడని చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తోంది. బాదవుడు సా.శ.955 నుంచి సా.శ.960 వరకు ఈ ప్రాంతాన్ని పాలించాడు ఈ కాలంలోనే బద్దిపడగ గ్రామాన్ని బాదవుడు నిర్మించాడని ప్రతీతి. బాదవుని కాలంలో ఈ గ్రామాన్ని నిర్మించడంతో దేనికి బద్దిపడగ అనే పేరు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రకూట రాజుల సామంతునిగా ఈ ప్రాంతాన్ని సా.శ.955 నుంచి సా.శ.960 పాలించిన బాదవుడు బద్దిపడగా గ్రామానికి వాయువ్యదిశలో ఉన్న విశాలమైన





కొండపై శివాలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ దేవాలయం లోపలి భాగం ప్రస్తుతం వేములవాడలోని భీమేశ్వరాలయాన్ని పోలి ఉండడం విశేషం. రాష్ట్రకూట రాజులు, వేములవాడ చాళుక్యులు తమ పరిపాలన విశేషాలను తెలిపే శిలా శాసనాలను ఈ కొండపై చెక్కించినట్లు తెలుస్తోంది. అనంతరం సా.శ. 11వ శతాబ్దంలో ఈ ప్రాంతం కాకతీయుల పాలనలోకి వెళ్ళింది కాకతీయుల కాలంలో సా.శ.1030 సంవత్సరం నుంచి సా.శ.1075 సంవత్సరం వరకు తీయరాజైనా మొదటి ప్రోలరాజు ఈ ప్రాంతాన్ని పరిపాలించాడు. మొదటి ప్రోలరాజు సా.శ.1052 సంవత్సరంలో ఈ దేవాలయాన్ని అద్భుత శిల్పకళా నైపుణ్యంతో పునర్నిర్మింపజేశాడు. కాకతీయులు శైవమతస్తులు అయినప్పటికీ శైవంతో సమానంగా అప్పట్లో వైష్ణవ మతాన్ని ఆదరించారు. అందులో భాగంగానే బద్దిపడగలో కాకతీయ రాజైన మొదటి ప్రోలరాజు శివాలయాన్ని పునర్ నిర్మించడమే కాక ఈ దేవాలయానికి కుడిపక్కనే సీతారామచంద్ర ఆలయాన్ని నిర్మించాడు. ఈ రెండు దేవాలయాలు ఒకే ఆవరణలో ఉండటంతో పాటు ఒకే రీతిగా సమాన విస్తీర్ణంలో నిర్మించటం విశేషం. ఈ రెండు దేవాలయాలు వేములవాడలోని భీమేశ్వరాలయాన్ని పోలి ఉండడం గమనార్హం. దేవాలయ ప్రాంగణంలో 10 మీటర్ల ఎత్తులో ఏకశిలతో నిర్మించిన ధ్వజస్తంభం అప్పటి శిల్పకళా నైపుణ్యానికి అర్థం పడుతోంది. భక్తుల సౌకర్యార్థం కోనేరును నిర్మించారు. చూపరులను ఆకట్టుకునే విధంగా నంది విగ్రహాన్ని నిర్మించారు. దేవాలయ పూజారుల కోసం ఇంటిని, భక్తుల సౌకర్యార్థం దుకాణ సముదాయాలను సైతం కాకతీయ రాజుల కాలంలోనే నిర్మించారు. కింది నుంచి కొండపైకి వెళ్లే దారిలోనూ, దేవాలయానికి రెండు వైపులా ఎద్దు గిట్టల ఆకారాన్ని చెక్కించారు. తమ పాలనా నైపుణ్యాన్ని చాటి చెప్పే శిలాశాసనాలను కాకతీయులు చెక్కించారు. దేవాలయ సక్రమ నిర్మాణ కోసం వ్యవసాయ భూములను కేటాయించినట్లు తెలుస్తోంది. సా.శ.1104 సంవత్సరం నాటికి ఈ ప్రాంతం జైన మతస్థుల ఆధీనంలోకి వెళ్ళింది. ఉమ్మడి నల్గొండ జిల్లా, ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న కొలనుపాకను రాజధానిగా చేసుకుని అప్పట్లో ఈ ప్రాంతాన్ని పారమార జగద్దేవుడు పరిపాలించాడు. జగదేవుని కాలంలో ఈ దేవాలయాలను జైనదేవాలయాలుగా మార్చారని చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తోంది. ఆ కాలంలో శైవ మతస్థులకు, జైన మతస్థులకూ పడేది కాదు. దీంతో ఒకరి ఆస్తులను ఒకరు ధ్వంసం చేసుకునేవారు. అందులో భాగంగానే సా.శ.1104 వ సంవత్సరంలో ఈ దేవాలయాన్ని జైన దేవాలయంగా మార్చడమే కాక రాష్ట్రకూట రాజులు, చాళుక్యులు, కాకతీయులు ఈ కొండపై వేయించిన శిలా శాసనాలను ధ్వంసం చేశారు. జైనులు ధ్వంసం చేయగా మిగిలిన శిలా శాసనాలు, కాకతీయులు తొలిచిన ఎద్దు గిట్టల ఆకారాలు తర్వాత కాలంలో వడ్డెర కులస్తులు తమ ఉపాధి కోసం రాళ్లు కొట్టడం వల్ల ధ్వంసం అయ్యాయని తెలుస్తోంది. సా.శ.1104 సంవత్సరం అనంతరం క్రమంగా జైన మత ప్రభావం తగ్గిపోయింది. దీంతో ఈ దేవాలయాన్ని శివాలయంగా పునరుద్ధరించారని తెలుస్తోంది. అప్పట్లో వేములవాడ కంటే ఎక్కువగా ఈ దేవాలయానికి భక్తులు వచ్చే వారట. అనంతర కాలంలో ఈ ప్రాంతం దేశముఖ్ ల పాలనలోకి వెళ్ళింది. దొరలుగా పిలవబడే దేశముఖ్ లు ఈ దేవాలయ నిర్వహణను పట్టించుకోలేదు. దీనికి తోడు తమ పశువులను దేవాలయ ప్రాంగణంలోకి తోలడంతో అపరిశుభ్రంగా మారిందని చెబుతుంటారు. దీంతో అలిగిన రాజరాజేశ్వర స్వామి వేములవాడలో వెలిశాడని ఒక కథ ప్రచారంలో ఉంది. దేవాలయ నిర్వహణను పట్టించుకోకపోవడంతో దేవాలయం శిథిలావస్థకు చేరింది. కాకతీయులు నిర్మించిన దుకాణ సముదాయాలు కూలిపోయాయి. పూజారుల గదులు శిథిలావస్థకు చేరాయి. నంది విగ్రహం రూపాన్ని కోల్పోయింది. దేవాలయ నిర్వహణ కోసం కేటాయించిన వ్యవసాయ భూములను అమ్ముకున్నారు. దేవాలయానికి భూములు ఉన్నట్లు ఆధారాలు సైతం ఆధారాలు లేకుండా రికార్డులను మార్చివేశారని తెలుస్తోంది. ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి ఈ దేవాలయం ప్రాముఖ్యాన్ని కోల్పోయింది. ఫలితంగా దేవాదాయ శాఖ వారు కూడా ఈ దేవాలయాన్ని పట్టించుకోలేదు. దీంతో 1964లో బద్దిపడగ గ్రామానికి చెందిన భక్తులు చెందారు పోగు చేసుకుని దేవాలయాన్ని పునరుద్ధరించి ప్రతి శివరాత్రికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల నిర్వహణకు చందాలు రాకపోవడంతో ప్రతి శివరాత్రికి బ్రహ్మోత్సవాలను నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. 15 సంవత్సరాల కిందట శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంచినీటి సౌకర్యాన్ని కల్పించారు. దేవాలయ విశిష్టతకు ముగ్ధులైన హైదరాబాదుకు చెందిన భోజిరెడ్డి అనే భక్తుడు దేవాలయానికి ఆర్థిక సహాయం చేయడమే కాక ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. దేవాలయం వద్ద ఆంజనేయ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, విగ్రహాలతో పాటు నవగ్రహాలను ప్రతిష్ఠించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత ఐదేళ్ల కిందట సుమారు రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు స్పందించి దేవాలయ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు**

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బద్దిపడగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. శివరాత్రి పర్వదినమైన ఆదివారం ప్రత్యేక పూజల తో పాటు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తామని దేవాలయ కమిటీ తెలిపింది. సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలో భద్రత ఏర్పాట్లు

- శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం
- అధ్యక్షులు మచ్చిక నరసయ్య....

నర్సంపేట ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో 14 శనివారం రోజున మాదన్నపేట చెరువు కట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య ఆధ్వర్యంలో రేపటి శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని మాదన్నపేట అంబేద్కర్ యువజన సంఘం కమిటీ శివరాత్రి వేడుకలకై శుభ్రత చేసి పలు భద్రత ఏర్పాట్లు పలు నుత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తెల్లవారుజాము వరకు అర్చకులు పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మచ్చిక నరసయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి నిధుల నుండి శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు భక్తులు పలు గ్రామాల నుండి విచ్చేసి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతూ ఆలయ



అభివృద్ధిలో ప్రతి భక్తుడు పాల్గొంటున్నట్టు వివరించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు గిరబోయిన రాజేందర్ ఆగారపు రాజీవ్ గాంధీ కార్యదర్శి పుట్ట నవీన్ కోశాధికారి రాకేష్ సభ్యులు గణిపాక సుదర్శన్, ఆగారపు సుజయ్ కుమార్ దూడల సురేందర్ దూడల రాజయ్య.

## శివసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే కి చిరు సత్కారం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14

శివసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే డాక్టర్ అబ్దుల్ రహ్మాన్ ను అనంతపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ శివసేన పార్టీ బలోపేతం కోసం రాబోయే రోజుల్లో పార్టీ తీసుకోవలసిన విధి విధానాల కోసం వారు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అబ్దుల్ రహ్మాన్ నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఎక్స్ సెన్సార్ బోర్డ్ అడ్వైజర్ గా వారికి రాజకీయంగా చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి వారి యొక్క సూచనలు సలహాలు మా పార్టీకి అందించాలని కోరడం జరిగింది అనంతరం హబీబ్ పఠాన్, ఫారూఖ్ పఠాన్, శ్రీనివాసులు, పవన్, కలిసి డాక్టర్ గణేష్ గౌట్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## గులాబీ గూటికి ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో స్వతంత్ర అభ్యర్థులుగా విజయ సాధించిన ఇద్దరు కౌన్సిలర్లు పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ ఎల్లకొండ రాహుల్ రెడ్డి, ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కౌన్సిలర్ సార లావణ్యలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పావని శ్రీలత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రంగ పూజ, ఆనంద నర్తనం, ఇదిగో భద్రాద్రి, నమశ్శివాయతే, పాహి రామ ప్రభు, సూర్యాష్టకం, అయమేవ మొదలైన అంశాలను ఆరాధ్య రావు, హంసిక, కార్తీక, నిహారిక, నిత్య, శాన్వి, యక్షిత, ఆర్య మిశ్రా, రిషిక, నైషా, కళ్యాణి, సౌపర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## వీణవంక మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం..

- భక్తులకు స్వాగతం పలుకుతున్న ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలోని వెయ్యిండ్ల చరిత్ర గలిగిన,అతి పురాతన, ప్రాచీన శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం రోజున ఉదయం నుండి రాత్రి వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఏర్పాట్ల పై ఆలయ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఏర్పాట్లు వేములవాడ రాజన్న ఆలయాన్ని తలపించేలా చేయడం జరిగిందని, ఉదయం నాలుగు గంటలకు మొదలై, రాత్రి 12 గంటల వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని, వీణవంక మండల చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు సామూహిక అభిషేకం,ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం, కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తొలగించాలని శివ భక్తులు, కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని మహాదేవుని ఆశీర్వాదాలు పొందాలని అన్నారు.

## కొండపాకలో ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి జారిపడి గీత కార్మికుడు మృతి

**- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు శనివారం గట్టు అయిలయ్య (50) తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు జారీపడి మరణించారు, మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్ద కొడుకు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## పుడిమి తల్లిని కాపాడే వారి నిజమైన నాయకులు

**- శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి**



సదాశివనగర్, ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక):

పుడమి తల్లిని కాపాడే వారే నిజమైన నాయకులని సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామంలోని శ్రీ సాయి విజ్ఞాన్ కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో పెద్ద చెట్టును గుర్తించి పుడమి తల్లికి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాల మనుగడకు మొక్కలే జీవనా ధారం అన్నారు. గాలి, నీరు, మట్టి నిత్యం సంబంధం కలిగి ఉన్నాయని ఇవి లేకపోతే మానవ మనుగడే లేదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వ వంటి అంశాల పై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ

**- గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వర శివ పంచాయతన ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివ రాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, దేవాలయ కమిటీ తెలిపారు. ఉదయం 8:00 గంటలకు లఘున్యాస పూర్వక అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు రాత్రి 11:30 గంటలకు లింగోద్భవ కాలమున మహాన్యాస పూర్వక అభిషేకాలు వైభవంగా జరగను న్నాయి. అలాగే గురువారం ఉదయం 9:00 గంటలకు నూతనంగా తయారు చేసిన భవాని సమేత నీలకంఠేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రాణ ప్రతిష్ట, హవన కార్యక్రమాలు, అనంతరం అభిజిత్ లగ్నంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకవర్గం, గ్రామ ప్రజలు, భక్త బృందం సమన్వయంతో నిర్వహించ బడుతున్నాయి.

## ఐ ఐ టి.నీట్.ఫౌండేషన్ లో ప్రతిభ కనబరిచిన శ్రీ ఆదర్శవాణి విద్యార్థులు

నర్సంపేట ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థుల కు డిసెంబర్ 27న నిర్వహించిన ఐ ఐ టి నీట్ ఎక్సమ్ లీడ్ అకాడమిక్ అడ్వైజర్ శ్యామ్ సుందర్ దేశవ్యాప్తంగా 300 పాఠశాలల లో మీఃశ్ ఐ ఐ టి నీట్ ఎగ్జామ్స్ నిర్వహించగా శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కుశాల్ అన్వేష్ బిట్టు శ్రీ వేదలు మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలు చైర్మన్ నాగనబోయిన రవి డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని విద్యార్థిని గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు 2025-2026 సంవత్స రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లీడ్ ఫౌండేషన్ కరికులంని విజయ వంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్ శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగన బోయిన రవి డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ స్రవంతి ఐ ఐ టి నీట్ ఫౌండేషన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలుగుగుట్ట ఆలయంలో శివరాత్రి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



శివరాత్రి మహాఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి శనివారం ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏరియా చైర్మన్ శివకుమార్ వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి సన్మానించి అమ్మవారి స్వామివారి ప్రసాదం అందజేశారు దేవాలయానికి జెన్ ప్యాక్ ఎన్ జి ఆర్ ఐ నుండి వచ్చే రోడ్డు సిమెంట్ రోడ్ చేయించడానికి అలాగే పార్కింగ్ సౌకర్యం కల్పించడానికి జెన్ ప్యాక్ వద్ద హనుమాన్ టెంపుల్ ప్రక్కన సైన్ బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చైర్మన్ శివకుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్మాణాధికారి పెద్ది గారి శ్రీకాంత్ దేవాలయ ధర్మకర్త గోరిగే మల్లేష్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ విజయ్ కుమార్ మురళి రుక్మపాల్ రెడ్డి శ్రీనివాస్, మంజుల నాగమణి తదితరులు పాల్గొన్నారు .శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం గణపతి పూజ అంకురార్పణ పంచామృత అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించారు. సాయంత్రం శివాలయంలో పంచామృత అభిషేక నంది అభిషేకం ఘనంగా నిర్వహించారు ప్రతి ఒక్కరు పాల్గొని ఆ భగవంతునికి ఆశీర్వాదం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వణ అధికారి పెద్ద గారి శ్రీకాంత్ మాట్లాడుతూ మహాశివరాత్రి అనంతరము సోమవారం సాయంత్రము 6:30 గంటల నుండి ఆలయ గిరిప్రదక్షిణను స్వామివారి ఊరేగింపు ఆటపాటలు ఓం నమశ్శివాయ మంత్రాలతో ఏర్పాటు చేస్తున్నామని హైదరాబాద్ చుట్టుపక్కల గల భక్తులకు మంచి అవకాశం అని అరుణాచలం యాదగిరిగుట్ట గురించి చేస్తున్నారు మన మల్లికార్జున ఆలయం నందు కూడా ఎరుపు దక్షిణ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఎంతమంది భక్తులు వచ్చిన చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

# బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే జైలు శిక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక



బాలుడి పై దాడి సంబంధించిన సమాచారం అందుకున్న వెంటనే జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లడం జరిగింది. తల్లిదండ్రుల తో మాట్లాడడం జరిగింది. పోలీస్ వారి సూచనతో మెడికో లీగల్ కేసు కింద ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించి బాలుడిని డిశ్చార్జ్ చేయడం జరిగింది. కుటుంబ సభ్యులతో పూర్తిస్థాయిలో విచారించి వెంటనే అంగన్వాడీ టీచర్ను పిలిపించి ఆమె జరిగిన సంఘటన పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని మందలించగా తప్పు జరిగిపోయింది కొంచెం కొట్టాను అని చెప్పింది. పోలీసు వారు ఎఫ్ఐఆర్ నెంబర్ 36 2026 కింద భారత న్యాయ సంహిత 118 సబ్ సెక్షన్ 1 అలాగే బాలల న్యాయ చట్టం సెక్షన్ 75 ప్రకారం కేసు నమోదు చేసి నిందితురాలిగా అంగన్వాడీ టీచర్ జాజాల రాణి వెంకటాపూర్ రెండవ అంగన్వాడి కేంద్రం టీచర్ పేరు చేర్చడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎల్వీ ప్రసాద్ ప్రాంతీయ ఆసుపత్రి సిరిసిల్ల, ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి ముందస్తు జాగ్రత్తలో భాగంగా బాలుడని పిల్లల వైద్యుని, జుచీ, జుఎవ స్పెషలిస్ట్ వైద్యులు యొక్క పర్యవేక్షణలో ఉంచడం జరిగింది. వారి సూచన మేరకు హైదరాబాద్ నీలోఫర్ కు తరలించడం జరిగింది. తదనంతరం గౌరవ జిల్లా కలెక్టర్ గారికి పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదిక అందించడం జరిగినది. తదనంతరం అంగన్వాడీ టీచర్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. ఆమె ఇచ్చిన వివరణను పరిశీలించి సంతృప్తికరంగా లేదని నిర్ణయించి, పూర్తిస్థాయిలో విచారణ గావించి తుది విచారణ నివేదికను కఠిన చర్యల కోసం జిల్లా సంక్షేమ అధికారి మరియు ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ అండ్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సిద్ధం చేశారు. గౌరవ జిల్లా కలెక్టర్ గారికి సమర్పించిన వెంటనే అంగన్వాడి టీచర్ జాజాల రాణి పై శాఖా పరమైన చర్యలు, క్రిమినల్ చర్యలతో పాటు కఠిన చర్యలకు రంగం సిద్ధం చేశారు. జిల్లాలో ప్రతి అంగన్వాడి కేంద్రం సురక్షితంగా ఉన్నదని, పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎదుగుతారని ఎవరు ఎలాంటి అపోహలు పడవద్దని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. మంచి పోషకాహారం అందిస్తూ బాలల హక్కులను కాపాడడంలో జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తోపాటు క్రిమినల్ చర్యలు చేపట్టబడుతుందని ఉద్యోగంలో నుంచి తొలగించడం లాంటి కఠినమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# భక్తుల పాలిట కొంగు బంగారం నర్మెట శివాలయం





నంగునూరు, ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):

కోరిన వారికి కొంగు బంగారంగా నిలుస్తోంది సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండల పరిధిలోని దేవుని నర్మెట శివాలయం. సుమారు ఆరు వందల ఏళ్ల కిందట నిర్మించిన ఈ శివ పంచాయతన శైలికి చెందిన ఈ పంచకూట ఆలయాన్ని కాకతీయులు నిర్మించినట్టు చెబుతుంటారు. షోడశ స్తంభాల మధ్య గర్భ గుడిలో శివయ్య లింగ రూపంలో కొలువుదీరాడు. అంబిక, వీరభద్రుడు, గణపతి, సుబ్రమణ్య స్వామి సపరివార దేవతలుగా ఆలయంలో శివుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. కాకతీయుల శిల్ప కళా వైభవము ఈ ఆలయంలో కళ్ళకు కడుతుంది. ఆలయంలోకి ప్రవేశించగానే శివయ్యకు ఎదురుగా వినమ్ర భక్తికి సూచికగా నందీశ్వరుడు దర్శనమిస్తాడు. అప్పుడప్పుడు ఒక నాగుపాము లింగ రూపధారి శివయ్యను చుట్టుకొని కనిపిస్తుందని స్థానికులు చెబుతుంటారు. ప్రతి శివరాత్రికి ఆలయంలో విశేషమైన పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయంలో కొలువు దీరిన శివయ్యను దర్శిస్తే కష్టాలు తొలిగి పోతాయని కోరిన కోరికలు తీరుతాయన్న నమ్మకంతో స్థానికులే గాక చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ప్రతీ సోమవారం స్వామిని దర్శించికుని ఈశ్వరుడి అనుగ్రహాన్ని పొందుతుంటారు. ఒకే పైకప్పు కింద ఐదు గుడులు(కూటాలు) కలిగి ఉండి, ప్రధాన దైవం చుట్టూ ఉపాలయాలు ఉండే నిర్మాణాన్ని పంచకూట ఆలయం అంటారు. తెలంగాణలో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెటగా ప్రసిద్ధి పొందిన నర్మెటలో కాకతీయ కాలం నాటి శివపంచాయతన శైలి పంచకూటాలయం ప్రసిద్ధి చెందింది. పంచకూట ఆలయ నిర్మాణం ఐదు గర్భ గుడులు, ఒకే వేదికపై లేదా సమీపంలో కలిసి ఉంటాయి. సాధారణంగా మధ్యలో శివుడు, చుట్టూ విష్ణువు, సూర్యుడు, గణపతి, అంబికలను ప్రతిష్ఠిస్తారు. ఇలాంటి ఆలయాలలో కంబదహల్లి పంచకూట బసది (కర్ణాటక): ఇది 9-10వ శతాబ్దాల నాటి ప్రసిద్ధ జైన దేవాలయ సముదాయం. తెలంగాణలోని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దేవుని నర్మెట, వరంగల్ జిల్లా ఆత్మకూరు వంటి ప్రాంతాల్లో కాకతీయుల కాలం నాటి పంచకూట పురాతన శివాలయాలు ఉన్నాయి. ఇవి వాస్తుశిల్ప కళకు, ఐదు శక్తుల సమ్మేళనానికి ప్రతీకలు. సిద్దిపేట జిల్లా దేవుని నర్మెటలో అతి చిన్న పంచకూట ఆలయం ఉందని తెలంగాణ చరిత్ర బృందం తెలిపింది. ఒకే పైకప్పు కింద ఐదు గుడులు ఉండేదాన్ని పంచకూట ఆలయంగా పిలుస్తారు. మధ్యలో శివుడు కేంద్రంగా ఉంటే శివ పంచాయతనగా పేర్కొంటారు. 'నర్మెటలో శివలింగం ఉన్న ప్రధాన ఆలయానికి కుడివైపు వీరభద్రుడు, వినాయకుడు..ఎడమవైపు దుర్గ, కార్తికేయుడు ఉన్నారు. సాధారణంగా శివ పంచాయతనంలో ఈ శాన్యంలో విష్ణు, ఆగ్నేయంలో సూర్యుడు, నైరుతిలో గణపతి, వాయువ్యంలో అంబిక, మధ్యలో శివుడు ఉంటారు. ఇక్కడ ఆ క్రమం మారింది' అని తెలంగాణ చరిత్ర బృందం తెలిపింది. బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ ఇటీవల ఈ ఆలయాన్ని, అందులోని ప్రత్యేకతల్ని గుర్తించినట్లు పేర్కొంది. 'ప్రపంచంలోనే బరువైన మూత రాయితో కూడిన సమాధి బయటపడి ప్రసిద్ధి చెందిన దేవుని నర్మెట పాత ఊరిలో శివపంచాయతన, పంచకూట ఆలయం వెలుగుచూసింది' అని తెలంగాణ చరిత్ర బృందం ప్రతినిధి రామోజు హరగోపాల్ పేర్కొన్నారు.

# శివరాత్రి రోజు ఆచరించవలసిన విధులు

**– లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**


**కామారెడ్డి ,ఫిబ్రవరి 14,(తెలం గాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వేదాలు ఇతిహాస పురాణా ల లోయజుర్వేదంఒకటి.ఇందులో ఉన్నటువంటి రుద్రంచాలా గొప్పది, ఎంతో విశిష్టత కలిగి నది,పంచాక్షరీలోని 'శివ' అనే రెండక్షరాలు మరీ గొప్పవి'శివ' అంటే మంగళమని అర్థం, పర మ మంగళకరమైనది శివస్వ రూపం. ఆ పరమ శివుని అ నుగ్రహం పొందటానికి మనం జరుపుకునేముఖ్యమైనపండుగమహాశివరాత్రి.పురాణాలలో చెప్పినటువంటి ఈమహాశి వరాత్రిని ప్రతి సంవత్సరం మాఘ మాసం కృష్ణపక్షంలో చతుర్థశినాడు జరుపుకుం టాం.శివరాత్రులు ఎన్ని ?

శివరాత్రి వైదిక కాలం నాటి పండుగ, ఏడాదిలో వచ్చే శివ రాత్రులు మొత్తం అయిదు. అ వి నిత్య శివరాత్రి , పక్ష శివ రా త్రి , మాసశివరాత్రి , మహా శివ రాత్రి , యోగశివరాత్రి.వీటిలో పరమేశ్వరుడిపర్వదినంమహా శివరాత్రి. మార్గశిరమాసంలో బహుళ చతుర్థి , అర్ద్ర నక్ష త్రంరోజునశివుడులింగోద్భవంజరిగింది.శివునికి అతి ఇష్ట మైన తిథి అది, అందుకే ఈరో జున శివుడ్ని లింగాత్మకంగా ఆరాధించిన వారెవరైనా సరై పురుషోత్తముడు అవుతాడని పురాణాల మాట. ఈ రోజున శివ ప్రతిష్ట చేసినా లేక శివక ళ్యాణం చేసినా ఎంతో శ్రేష్టం, మహాశివరాత్రి రోజు తనను పూజిస్తే తన కుమారుడైన కుమారస్వామి కన్నా ఇష్టు ల వుతారని శివుడు చెప్పడాన్ని బట్టి ఈ విశిష్టత ఏంటో అర్థం చేసుకోవచ్చు.త్రయోదశినాడు ఒంటిపొద్దు ఉండి చతుర్థ శినాడు ఉపవాసం ఉండాలి. అష్టమి సోమవారంతో కూడి వచ్చే కృష్ణచతుర్థశినాటిమహా శివరాత్రిమరింతశ్రేష్టమైందంటారు.లింగోద్భవ కాలం ప్రకా రం జన్మాష్టమి నుంచి 180 రోజులు లెక్కిస్తే శివ రాత్రి వస్తుంది. రూపరహితుడైన శివుడు , జ్యోతిరూపంలో , లింగాకారంగా అవిర్భవించిన సమయం కనుక శివరాత్రిని లింగోద్భవకాలం అంటారు. ఈ పరమేశ్వరుడి 64 స్వరూ పాలలో లింగోద్భవమూర్తి చా లా ముఖ్యమైనది. అర్థరాత్రి పన్నెండు గంటలకు లింగోద్భ వ సమయమనిపురాణాలలో చెప్పారు. పురాణాల ప్రకారం భక్తజనులు ఆరోజునిద్రపోకుం డామేల్కొనిఉపవాసముండి మహాలింగ దర్శనం చేస్తారు. ఉపవాస దీక్ష స్త్రీలు , పురుష లు కూడా ఆచరించదగినదే. ప్రపంచ మంతా శివశక్తి మయమని తెలుసు కోవాలి,శివ లింగానికి ప్రణవానికి సామ్యముందం టారు.ఆ పంథాలో చూస్తే ఈ శివలింగం ఆరువిధాలు ఇలా ఒక్కొక్క విధానంలో ఆరేసిలిం గాలు ద్వివిదా ద్వాదశ లింగా లుగా చెప్పబడుతున్నప్పటికీ , శివాగమాలరీత్యా మాత్రం ఆ చార గర్వాది లింగాలే సరియై నవి కనుక ఈ ఆరులింగాలనే అనుదినం ఆరాధించాలి. పర మ శివుడు శివరాత్రి పర్వదిన మున ఎన్నో విధాలుగాఆలంక రింపబడతాడు.ఆస్వరూపాల లోవిభూతిధారణఒకటి.విభూ తి అంటే ఐశ్వర్యం. అది అగ్ని లో కాలిన శుద్ధమైన వస్తువు. ఈశ్వరుడు ఒంటి నిండావిభూ తి అద్దుకుంటాడు.రెండవది రుద్రాక్ష. రుద్రాక్ష అంటే శివుని మూడవ కన్ను. అందరు దేవ తలలో ఫాలభాగంలో కన్ను గలవాడు ఆయన ఒక్కడే. మూడవది పంచాక్షరి జపం. పంచాక్షరీ మంత్రోపదేశం లేని వారు శివనామాం జపిస్తే చా లు.నాలుగవది మారేడు దళా లతో శివున్ని పూజించడం. శివునికిమూడుదళాలుంటాయి.అయిదవదిఅంతరంగంలో శివ స్వరూపాన్ని ఎల్లవేళ లా స్మరిస్తూ ఉండాలి. శివరా త్రి రోజున సాయంకాల సమ యాన్ని ప్రదోషం అంటారు. త్రయోదశి వాటి సంధ్యాకాలం మహా ప్రదోషం. ప్రదోష సమ యంలో శివస్మరణ , శివదర్శ నం విధిగా చెయ్యాలి. వేదా లన్నింటికీ తాత్పర్యం ఓంకా రం. ఆ ఓంకార స్వరూపమే పరమేశ్వరుడు.శివ' శబ్దాన్ని దీర్ఘంతీస్తే 'శివా' ఆవుతుంది. అది అమ్మవారి పేరుఈస్వరూ ప ధ్యేయమే జగత్తుకుతల్లిదం డ్రులు.పార్వతీపరమేశ్వరులు సూర్యుడు,అగ్ని ఈ మూడిం టిలోను శివుడుంటాడు. పర మ శాంతినిచ్చేది శివనామస్మ రణమే. శివస్మరణకు అంద రూ అర్హులే. పరమ శివునికి చాలా ప్రీతికరమైనటువంటి తిథి నక్షత్రాలలో ఏకాదశి. ఈ తిథి నెలలో రెండుసార్లువస్తుం ది.ఒకసారి పార్వతీదేవి పర మశివుని దగ్గర శివరాత్రి గు రించి ఆడుగుతుంది. అప్పు డు శివుడు శివరాత్రి ఉత్సవం తనకెంతో ఇష్టమనీ , ఇంకేమి చేయకుండా ఆ రోజు ఒక్క ఉపవాసమున్నాసరే తానెం తో సంతోషిస్తానని చెబుతా డు. ఆయన చెప్పిన దాని ప్రకారం , ఆ రోజు పగలంతా నియమనిష్ఠతో ఉపవాసంతో గడిపి , రాత్రి నాలుగు జాము ల్లోనూ శివలింగాన్ని మొదట పాలతో , తర్వాత పెరుగుతో , ఆ తర్వాత నేతితో , ఆ తర్వా త తేనెతో అభిషేకిస్తే శివునికి ప్రీతి కలుగుతుంది. మరునా డు బ్రహ్మవిధులకు భోజనం పెట్టి తాను భుజించి శివరాత్రి వ్రత సమాప్తి చేయాలి. దీనిని మించిన వ్రతం మరొకటి లేదం టాడు పరమశివుడు.మామూ లుగానైతే ఏ మాసమైనా కృష్ణ పక్ష చతుర్దశిని శివరాత్రిగా భా విస్తారు. కానీ , ఫాల్గుణ మాస పు చతుర్దశికి ప్రత్యేకమైన మహత్తు ఉంటుంది. అందుకే శివరాత్రిని ఆ రోజున బ్రహ్మం డంగా చేసుకుంటారు. మహాశి వుడంటే అందరికి తెలుసు. కాని రాత్రి అంటే ప్రత్యేకార్థము చాలమందికితెలియదు.రా అన్నది దానార్థక ధాతు నుండి "రాత్రి"అయిందంటారు.సుఖా న్ని ప్రదానం చేసేదాన్నే రాత్రి అంటారు. ఋగ్వేద రాత్రి సూక్తం తాలూకు యూప మంత్రంలో రాత్రిని ప్రశంసిస్తూ ఇలా చెప్పబడింది హే రాత్రే అక్లిష్టమైన తమస్సు మా దగ్గరికి రాకుండుగాక వగైరా ఉప మాపేపిశత్తమః కృష్ణం వ్యవక్తమస్థిత్ఉష ఋణేవ యాతయ।నిజంగా నే రాత్రి ఆనందదాయిని అన్నింటికి ఆశ్రయం ఇవ్వగలది. అందుకే రాత్రిని ప్రశంసించటం జరిగిం ది. మహాశివరాత్రి వ్రతాన్ని రాత్రిపూటే జరుపుకుంటారు. అందువల్ల కృష్ణపక్ష చతుర్దశి రోజు వచ్చిన రాత్రికి ఓ ప్రత్యే కత వుంది. చతుర్దశి రోజు ఎవరైతే శివపూజను చేస్తారో , ఆ రాత్రి జాగరణ వహిస్తారో వారికి మళ్ళీ తల్లి పాలు తాగే అవసరం రాదు. అంటే ఆ భ క్తుడుజీవన్ముక్తుడుఅవుతాడని స్కందపురాణంలో స్పష్టం గా చెప్పబడింది. అంతటి మ హిమాన్వితమైనది శివపూజ. 'శివంతు పూజయత్వా యో జా గర్తిచ చతుర్దిశీంమాతుః పయోధర రసం నపిబేత్ స కదాచన! అందుకే నేమో గరుడ , స్కంద , పద్మ అగ్ని మొదలైన పురాణాల్లో దీనిని ప్రశంసించడం జరిగింది. వర్ణన లలో కొంత తేడా వుండొచ్చు. ప్రముఖ విషయం ఒకటే. ఏ వ్యక్తి అయితే ఆ రోజు ఉప వాసం చేసి , బిల్వ పత్రాలతో శివపూజ చేస్తారో , రాత్రి జాగ రణ చేస్తారో వారిని శివుడు నరకాన్నుండిరక్షిస్తాడు.ఆనందాన్ని , మోక్షాన్నిప్రసాదిస్తాడు. వ్రతం చేసే వ్యక్తిశివమయంలో లీనమైపోతాడు.దానము తప ము ,యజ్ఞము ,తీర్థయాత్రలు , వ్రతాలు లాంటివెన్ని కలిపి నామహాశివరాత్రికిసరితూగలేవు. మహాశివరాత్రి రోజు ఉప వాసము , జాగరణ శివపూజ ప్రధానమైంది. అసలు వీటికి తాత్విక అర్థాలెన్నో ఉన్నాయి. అసలు వ్రతం గురించి భిన్న భిన్న గ్రంథాల్లో భిన్నార్థలుగోచ రిస్తున్నాయి.వైదికసాహిత్యంలో దీని అర్థం వేద బోధిత మ ని , ఇష్ట ప్రాపకర్మ అని వుంది. దార్శనిక గ్రంథాల్లో అభ్యు ద య ' మని , నిః శ్రేయ స్సు కర్మ అని ,అమరకోశంలోవ్రతమంటేనియమమని వుంటే పురా ణాల్లో మాత్రం ధ ర్మానికిపర్యా యవాచిగాఉపయోగించబడింది.అన్నింటిని కలుపు కుం టే వేదబోధిత అగ్ని హోత్రాది కర్మ , శాస్త్ర విహిత నియమా ది , సాధారణ లేక అసాధార ణ ధర్మమే వ్రతమని చెప్పవ చ్చు.సులభంగాచెప్పుకోవాలం టే కర్మ ద్వారా ఇష్ట దేవుడి సామీప్యాన్నిపొందటమే అని అనవచ్చు.మహా శివరాత్రి వ్ర తం రోజు ఉపవాసానికి చాలా ప్రాముఖ్యత నిచ్చారు. అలా అని 'తిథితత్వం'లో చెప్ప బడింది. ఈ గ్రంథంలో భగవా న్ శంకరుడు ఇలా అన్నట్లు వుంది.మీరు స్నానం చేసినా , మంచి వస్త్రాలు ధరించినా , ధూపాలు వెలిగించినా , పూజ చేసినా , పుష్పాలంకరణ చేసి నా వీటన్నిటికంటే కూడా ఎవ రై తే ఉపవాసం చేయగలరో వారంటేనే నాకిష్టం' అంటాడు శివుడుఉపవాసం అంటే ఏమి టి ?దగ్గర వసించటం , నివ శించటం , ఉండటాన్ని ఉప వాసమంటారు. వ్రతం చేసే వారి ఇష్టదైవం దగ్గర ఉండ టమే ఉపవాసం ఉపవా స మంటే ఇంతేనా అని పెదవి విరిచే వారికోసమే ఈ శ్లోకం. ఉప సమీపే యో వాసః జీవాత్మ పరమాత్మనోః ఉపవాసః సవిఘ్నేయ సర్వభోగ వసర్జిత్: వరాహోపనిషత్తుభవిష్య పురాణంలో కూడా అలాగే చెప్పబడింది.

ఉపావృత్తస్య పాపేభ్యోయస్సు వాసో గుణైః సహా!
ఉపవాసః స విఘ్నేయ సర

మహాశివరాత్రి వ్రతంలో జాగరణ అవసరము. వ్రతానికి యోగ్యమైన కాలము రాత్రి. ఎందుకంటే రాత్రిపూట భూత , శక్తులు , శివుడు తిరిగే సమయమన్నమాట. చతుర్దశి రాత్రి ఆయనను పూజించాలి. భగవాన్ శ్రీకృష్ణుడు గీతలో ఇలా స్పష్టంగా చెప్పాడు. సమస్త ప్రాణుల నిగ్రహ పురుషుడు రాత్రి కాలంలో మేల్కొని తిరుగుతుంటాడు. అతనిలోని ప్రాణులన్నీ జాగృతంగా ఉంటాయి. అంటే భోగ , సంగ్రహంలో మునిగి ఉంటారు. తత్వాన్ని అర్థం చేసుకోగల మునులు దృష్టిలో రాత్రి అది.యానిశా సర్వ భూతానం తస్యాం జాగర్తి సమ్యమీయస్యాం జాగృతి భూతాని సానిశాపశ్యతో మునే 'విషయాసక్తుడు నిద్రలో వుంటే అందులో నిగ్రహస్తుడు ప్రబుద్ధంగా ఉన్నాడు. అందువల్ల శివరాత్రి రోజుజాగరణముఖ్యమన్నమాట. శివునితో ఏకీకర ణ మవటమే నిజమైన శివ పూజ. ఇంద్రియాభిరుచుల్ని నిరోధించి పూజించటమే శివవ్రతము. శివరాత్రి ఎలా చేసుకోవాలంటే గరుడ పురా ణంలో ఇలా వుంది త్రయో దశి రోజునే శివ సన్మానము గ్రహించి , వ్రతులు కొన్ని ప్రతిబంధకాల్ని గమనించాలి. అంటే కొన్ని నియమాల్ని మన సులో నిర్ధారించుకుని పాటిం చాలి.మీప్రకటనఇలాఉండాలి హే మహాదేవా నేను చతుర్దశి రోజు జాగరణ చేస్తాను. నా భక్తి సామర్థ్యాన్ని బట్టి దాన , తప , హోమాన్ని చేయగలను. నేను ఆ రోజు నిరాహారిగా ఉం టాను. రెండవరోజు మాత్రమే తింటాను.ఆనంద ,మోక్షాలను అనుగ్రహించు శివా వ్రతంచేశా క గురువు దగ్గరికివెళ్ళాలి.పం చామృతంతో పాటు పంచగ వ్యాలును అంటే అయిదు విధములైన గో సంబంధిత వస్తువులు ఆవు పేడ ఆవు పంచకం , ఆవుపాలు , ఆవు పెరుగు ,ఆవునెయ్యిశివలింగాన్ని అభిషేకం చేయించాలి. అభిషేకం చేస్తున్న సమయం లో 'ఓం నమః శివాయ' అను కుం టూ జపించాలి. చందన లేపనంతో ప్రారంభించి అన్ని ఉపాచారాలతో పాటూ శివ పూజ చేయాలి. అగ్నిలో ను వ్వులు , బియ్యము , నెయ్యి తో కలిపిన అన్నమువేయాలి. ఈ హోమం తర్వాతపుర్ణాహు తి నిర్వహించాలి. అందమైన శివకథలు వినవచ్చు. వ్రతలు మరోకసారి రథరాత్రి మూడ వ , నాల్గవ ఝాములో ఆహు తులనుసమర్పించాలి.సూర్యో దయం అయ్యేంతవరకూ మౌ న పాఠం చేయదలచిన వారు ఓం నమః శివాయలి అంటూ భగవాన్ శివుని స్మరిస్తూ ఉండాలి. ఆయనను భక్తులు కోరుకునేదిఏమిటంటేపరమాత్మా ! మీ అనుగ్రహంతో నేను నిర్విఘ్న పూజ కొనసాగించి పూర్తి చేసాను. హే లోకేశ్వరా ! శివ భవా నన్ను క్షమించు. ఈ రోజు నేను అర్జించిన పుణ్య మంతా , మీకు అర్పితంగావిం చి నదంతా మీ కృపతోనే పూ ర్తి చేశాను. హే కృపానిధీ ! మా పట్ల ప్రసన్నులు కండి మీనివా సానికి వెళ్ళండి. మీదర్శనమా త్రము చేతనే మేము పవిత్రు లం




అయ్యాము.అటు తర్వా త శివ భక్తులకు భోజనము. వస్త్ర , ఛత్రములు ఇవ్వాలి. నిజానికి లింగోద్భవమైన అర్థ రాత్రి సమయం ప్రతిరోజూ వ స్తుంది కనుక ప్రతిరోజూశివరా త్రే.ప్రతిక్షణంశివస్మరణయోగ్యమే. అయితే కృష్ణపక్ష చతుర్దశి శివునికి ఇష్టమైన రోజు కనుక ప్రతినెలా వచ్చే ఆ రోజునుమా సశివరాత్రి అన్నారు.అందులో నూ మాఘ బహుళ చతుర్దశి ఆయనకు మరీ మరీ ప్రీతి క నుక ఆ రోజున మహా శివరా త్రి జరుపు కుంటున్నాం. ఆ రోజు ఉదయం స్నానాదికాలం తర్వాత వీలైన శివాలయాన్ని దర్శించి , అవకాశం లేకపోతే , ఇంటివద్దేఉమామహేశ్వరులను శివప్రీతికరమైన పువ్వు లతో , బిల్వదళాలతో అర్చిం చాలనీ , శక్తికొలదీ పాలు , గంగోదకం ,పంచామృతాదులతో లింగాభిషేకం చేయాలనీ , ఉపవాస , జాగరణ శివస్మ ర ణలతో రోజంతా గడిపిమరు నాడు ఉత్తమ విప్రులకు , శివ భ క్తులకు భోజనం పెట్టాలని వ్రత విధానన్ని బోధించారు. శివరాత్రికి లింగోద్భవకాల మ నికూడా పేరు. ఆ రోజు అర్థ రాత్రి జ్యోతిర్మయమైన ఒక మహాలింగంగా శివుడుఆవిర్భ వించాడు. పరమేశ్వరుడు లో కానికి తన స్వరూప దర్శనం చేయించిజగత్తంతా దేదీప్య మానం చేసిన ఆ సమయం లో మనం నిద్రపోవడంలో అర్థం లేదు. అందుకే శివరాత్రి జాగరణకు అంత ప్రాధాన్యం. ఆ రోజు అభిషేకాదులతో శివునిపూజించిఉపవాసముం డిరోజంతాశివనామస్మరణంతో గడపడంలోని ఉద్దేశం మ న తనువునూ , మనసునూ కూడా శివార్పితం , శివాం కితం చేయడానికే. శివమంటే జ్ఞానమే. జన్మ పరంపరశృంఖా లాలను తెంచి నిత్యానంద ప్రదమైన మోక్షాన్ని అందించే శక్తి ఆ జ్ఞానానికే ఉంది. శివ రాత్రినాడు పధ్నాలుగు లోకా లలోని పుణ్యతీర్థాలు బిల్వ' మూలంలో ఉంటాయనీ , శివ రాత్రినాడు ఉపవసించి ఒక్క బిల్వమైన శివార్పణచేసితరిం చమని శాస్త్రం చెబుతోంది. కనీసం జన్మకొక్క శివరాత్రి అయినా చేయమని పెద్దలు చెబుతుంటారు. సమస్త ప్రా ణికోటిలోసూక్ష్మజ్యోతిరూపంలో ఉండే శివుడు భూమిపై పార్థివలింగంగాఆర్చింపబడుతుంటాడు. శివరాత్రినాడు ఫలం , ఒక తోటకూర కట్ట అయినాసరే శివార్పణం అని దానం చేయడం ముక్తిదాయ కం. కలిగినవారు వారి వారి శక్తి అనుసారం బంగారం , వెండి కుందులలో ఆవునేతి దీపం వెలిగించి ఓ పండితు నికి సమర్పిస్తేఅజ్ఞానంధకారం నశిస్తుందని పెద్దలవాక్కు. శివ రాత్రినాడు ఉపవసించి త్రికర ణ శుద్ధిగా శివుని ఆరాధిస్తే , ఒక సంవత్సర కాలం నిత్యం శివార్చన చేసిన ఫలం కలు గుతుందని సాక్షాత్తు శంకరు డు బ్రహ్మదేవునికి చెప్పినట్లు పెద్దలవాక్కు.ప్రదక్షణ విధులు శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుం చి మాత్రమే , వెనక్కి రావాలి. శివలింగం , నందీశ్వరుల మ ధ్య నుంచి రాకూడదు. ఇలావ చ్చినా పుణ్యం రాదు సరి కదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.బిల్వ దళం ప్రాముఖ్యత బిల్వం లేదా మారేడు దళం అంటే శివుడికి మహా ఇష్టం. బిల్వ దళం మూ డు అకుల్ని కలిగి ఉంటుంది. ఇందులో కుడి ఎడమలు వి ష్ణు , బ్రహ్మలైతే మధ్యలోఉండే ది శివుడు.మారేడుకేశివప్రియ అని మరోపేరు ఉంది. బిల్వ దళం పొరబాటున కాలికి తగిలితే ఆయుష్షు క్షీణిస్తుందం టారు. ఇది శివుడిఅజ్ఞ.బిల్వం ఇంటి అవరణంలోనిఈశాన్యం లో ఉంటే ఐశ్వర్యం. తుర్పున ఉంటే సౌఖ్యం. పశ్చి మానఉం టే సంతానాభివృద్ధి. దక్షినాన ఆపదల నివారణ. వసంతం , గ్రీష్మంలో బిల్వంతో శివున్ని పూజిస్తే అనంతకోటి గోదాన ఫలితంకలుగుతుందని చెబు తారు.

## "రాష్ట్ర స్థాయి జావెలింగ్ త్రో పోటీలకు ఎంపిక"

**సదాశివనగర్, ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక):**




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన ఎంఎస్డిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న అమృత చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఫ్రమ్ రూరల్ టు గ్లోబల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారిచే నిర్వహించబడిన జావెలిన్ త్రో అనే పోటీలో అండర్ 20 విభాగం లో డిస్ట్రిక్ట్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి తెలిపారు.అలాగే జావెలింగ్ త్రో క్రీడాలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యిందని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు అభినందనలు తెలిపారు.

## అనీమియా బాధితుడికి సకాలంలో రక్తం అందజేత

**– 25 వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న గడ్డమీది బాపు రావు కి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ప్రైవేటు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ 25 వసారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐ.వి.ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు లు 200 మందికి పైగా ఉన్నారని ఆ చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని రక్త దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా



నిలుస్తున్న రక్తదాత శ్రీనివాస్ కి అభినందనలు తెలియజేసారు.

## ఇసుక లారీలు వెళ్లే దారిలో నీళ్లు చల్లేందుకు 5 వాటర్ ట్యాంకర్లతో అగ్రిమెంట్

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 14 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల పరిధిలోని మండల ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చేసుకొని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి చొరవతో, శనివారం ఇసుక క్వారీల వల్ల వచ్చే దుమ్మును తగ్గించడానికి వాటర్ ట్యాంకర్‌తో నిత్యం నీళ్లు చల్లే విధంగా చూడమని కరీంనగర్ టీజీఎండీసీ పిఓని స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి కోరగా, వెంటనే క్వారీ యజమానులు స్పందించి,మండల వ్యాప్తంగా 5ట్రాక్టర్‌లతో అగ్రిమెంట్ చేసి నిరంతరం అవి నడిచేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి


-మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 14:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళకు రిజర్వేషన్ అయినందున జనరల్ స్థానంలో బీసీ మహిళకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని, గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ స్థానంలో అగ్రవర్ణాలకే మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ రెండింటిని అగ్రవర్ణాలకే కేటాయించి బీసీలను మోసం చేశారని కావున జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే బీసీలకే మున్సిపల్ చైర్మన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం, మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 48వార్డులలో సగానికి పైగా బీసీలు గెలుపొందారని కావున అ జనాభా దామాషా ప్రకారం బీసీలకు మున్సిపల్ చైర్మన్ ఇవ్వాల్సిందేనని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రస్తుతఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీలకు చైర్మన్ అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆహామీని ఇప్పుడు నిలబెట్టుకోవాలన్నారు. నలగొండ జిల్లాలో కేవలం ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అన్ని పదవులు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి పదవులు అనుభవిస్తున్నారని కనీసం చైర్మన్ లాంటి పదవులు అయినా బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ బీసీ యువజన నాయకులు ఎస్పీ నాయుడు రామకృష్ణ,, నరేష్, రోహిత్, రవి, గోపాల్, వెంకటేష్, లవన్ క్రాంతి, శేఖర్, రమేష్, రాములు, సురేందర్, లక్ష్మి, సుధా, అనురాధ, జ్యోతి, శ్వేత, రాధా, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో భార్యాభర్తల విజయం



కామారెడ్డి ,ఫిబ్రవరి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీ చరిత్రలో కౌన్సిలర్లుగా మొదటిసారి భార్యాభర్తలు విజయం సాధించారు. ఇద్దరు కూడా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసి గెలుపొందారు. కామారెడ్డి మున్సిపాలిటీ చరిత్రలో కౌన్సిలర్లుగా భార్యాభర్తలు మొదటిసారి విజయం సాధించారు. ఇద్దరు కూడా బీఆర్ఎస్ అ పార్టీ తరఫున పోటీచేసి గెలుపొందారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 47వ వార్డులో గత మున్సిపల్ ఎన్ని కళ్ళల్లోగెరిగంటి స్వప్న పోటీ చేసి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సైతం ఆమె అదే వార్డు నుంచి మరోసారి పోటీ చేసి విజయం సాధించారు.

46వ వార్డు నుంచి భర్త

స్వప్న భర్త గెరిగంటి లక్ష్మీనారాయణ 46వ వార్డులో పోటీ చేశారు. ఆ వార్డులో అధికార పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ కౌన్సిలర్ కన్నయ్యపై 400 ఓట్లకు పైగా భారీ మెజారిటీతో గెరిగంటి లక్ష్మీనారాయణ విజయ బావుటా ఎగురవేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భార్యాభర్తలు ఒకే పార్టీ నుంచి పోటీ చేయడం, అదికూడా పక్కపక్క వార్డుల్లో పోటీ చేసి బంపర్ మెజారిటీతో గెలుపొందడం గమనార్హం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన రెండు వార్డుల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డి మున్సిపల్ కింగ్ మేకర్ బీఆర్ఎస్

- బీఆర్ఎస్ చైర్మన్ పదవి కోసం ఉత్కంఠ

కామారెడ్డి ,ఫిబ్రవరి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిస్థితిని సృష్టించాయి. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ కింగ్ మేకర్‌గా నిలవడం ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 19 స్థానాలు గెలుచుకుంది. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది ముఖ్యమైన విజయంగా భావిస్తున్నప్పటికీ, మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు అవసరమైన మెజారిటీ మాత్రం సాధించలేకపోయింది. మరోవైపు బీజేపీ పార్టీ 16 స్థానాలు గెలుచుకుని రెండో స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మొత్తం 11 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రస్తుతం రాజకీయ సమీకరణాల్లో కీలక పాత్ర పోషించే స్థితికి చేరుకుంది. అదనంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మున్సిపల్ చైర్మన్‌ను ఏర్పరచడానికి మొత్తం 25 స్థానాల మద్దతు అవసరం. ప్రస్తుతం ఏ పార్టీకి కూడా స్వతంత్రం గా ఆ సంఖ్య లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు అత్యంత కీలకంగా మారింది. బీఆర్ఎస్ ఎవరికి మద్దతు ఇస్తుందనే అంశంపైనే కామారెడ్డి మున్సిపాలిటీలో తదుపరి చైర్మన్ ఎవరు అన్నది నిర్ణయించబడనుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలు బీఆర్ఎస్ మద్దతు కోసం రాజకీయ చర్చలు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో జరిగే రాజకీయ పరిణామాలు కామారెడ్డి మున్సిపల్ పాలన దిశను నిర్ణయించనున్నాయి. స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొన్న ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ తీసుకునే నిర్ణయం కీలకమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎంఎల్ఏ గంప గోవర్ధన్ తీసుకునే నిర్ణయము పై మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు.

# ఆకాశవాణిలో ఘనంగా “రేడియో కిసాన్ దివాస్“

- సమీకృత వ్యవసాయంతో అధిక లాభాలు
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.
- కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ భరత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14




కొత్తగూడెం రేడియో స్టేషన్లో శనివారం రేడియో కిసాన్ దివాస్‘ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిత రేడియో కేంద్రం ప్రాంగణంలో పలు ఔషధ, పూల మొక్కలతో ఏర్పాటు చేసిన “ప్రకృతి మాత గ్రీన్ గార్డెన్ “ ను స్టేషన్ ప్రోగ్రామ్ హెడ్ కొలిపాక శంకరరావు ప్రారంభించారు. అనంతరం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ కొలిపాక శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ టీ.భరత్ , జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్, రామవరం పశు వైద్యులు డాక్టర్ జి.ఆనందరావు, పలువురు ఆదర్శ, అభ్యుదయ రైతులు పాల్గొని మాట్లాడారు.రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సమీకృత వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందన్నారు. పంటలతో పాటుగా చేపలు, కోళ్లు, మేకలు, ఇతర పంటలతో వ్యవసాయం చేస్తే రైతుకు ఎంతో లాభామని తెలిపారు. రైతులను చైతన్య వంతులు చేసేందుకు రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.రేడియో కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు, సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళలో మార్పు వచ్చిందని, అధిక దిగుబడులు సాధ్యమవుతున్నాయని పలువురు ఆదర్శ రైతులు ఈ సందర్భంగా తెలిపారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, క్రీస్తు రాజు, సందీప్, హనుమా, మొక్కల పెంపకం దారులు నూర్వి రాజశేఖర్, రామంచి శ్రీనివాస్, రేడియో స్టేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది బాబు సింగ్, సుమన్, ఆనంద్, కోటేశ్వరరావు, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేర్ 2026 నిర్వహణ

పరకాల/గీసుకొండ/ ఫిబ్రవరి తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, మరియపురం గ్రామంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో ఫిబ్రవరి 12,13 న రెండు రోజులపాటు సైన్స్ ఫేర్2026 ను ఘనంగా నిర్వహించనున్నారు. మొదటి రోజు ఈ సైన్స్ ఫేర్‌లో మొత్తం 380 మంది విద్యార్థులు పాల్గొని సుమారు 250కి పైగా శాస్త్రీయ నమూనాలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి (ఎంఈఓ) రవీందర్, ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) విశ్వేశ్వర హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫేర్‌ను ప్రారంభించారు. తమ ప్రసంగాల్లో వారు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫేర్‌లో పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, రోబోటిక్స్, అంతరిక్ష విజ్ఞానం, ఆరోగ్యం పరిశుభ్రత వంటి అంశాల పై వినూత్న నమూనాలు ప్రదర్శించ బడ్డాయి. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థి జశ్వంత్ రూపొందించిన “చంద్రయాన్3” ప్రాజెక్ట్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రతిభను ఆసక్తిగా వీక్షించి అభినందించారు. సమీప పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు కూడా హాజరై ప్రదర్శనలను సందర్శించారు. న్యాయనిర్ణేతలు ప్రాజెక్టులను పరిశీలించి ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. విజేతలకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేయగా, పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఫ్లేవియా డి’సిల్వా, ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య పర్యవేక్షించారు. సైన్స్ టీచర్స్ నాగరాణి, ఖాజా. సైన్స్ కోఆర్డినేటర్స్ అశోక్, సందీప్, శౌరి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు. చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్టు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.

## శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేదపండితులు ఆలయ చైర్మన్, సభ్యులు,ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైలం పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవానికి తరలుతుండగా... ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలతో పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం ఎదుట పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను కనువిందు చేశారు గంగాధర మండపం దగ్గర పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అందుబాటులో సమాచారం అన్ని సేవలు

**- అన్ని మార్గాలు, రద్దీ ప్రదేశాలు, చోట్ల సైన్ బోర్డ్ లు ఏర్పాటు**
**- క్యూలైన్లు ఇతర చోట్ల స్టీల్ గ్లాసుల్లో తాగునీటి వసతి**
**- బేబీ ఫీడింగ్ సెంటర్ అందుబాటులోకి..**
**- దివ్యాంగులు, వృద్ధులకు సహాయంగా వీల్ చైర్లు**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక




మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్ని చోట్లా పూర్తి సమాచారం ఏర్పాటు చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ప్రణాళిక ప్రకారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇలా ప్రతి చోట జిల్లా అధికారిని ఇన్చార్జిగా నియమించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాల్లో 10 హెల్ప్ డెస్కులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, సౌకర్యాలు, పారిశుద్ధ్యం, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లపై ఇప్పటికే రెండు సార్లు సంబంధిత అధికారులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశాలు నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.

**బేబీ ఫీడింగ్ రూమ్**

చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా బేబీ ఫీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ గదుల్లో పరిశుభ్రమైన వాతావరణం, గోప్యత, కూర్చునే సదుపాయాలు కల్పించారు. తల్లులు ప్రశాంతంగా పిల్లలకు పాలు ఇవ్వడానికి ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

**దివ్యాంగుల, వృద్ధుల కోసం వీల్ చైర్లు**

దివ్యాంగ,వృద్ధ భక్తులు స్వామివారి దర్శనానికి సులభంగా చేరుకునేలా వీల్ చైర్ సౌకర్యం కల్పించారు. ప్రధాన ప్రవేశ ద్వారాలు, హెల్ప్ డెస్కుల వద్ద వీల్ చైర్లు అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించారు. అవసరమైన సహాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకున్నారు. దాదాపు 100 వీల్ చైర్లు అందుబాటులో ఉన్నాయి.

**త్రాగునీటి కోసం స్టీల్ గ్లాసులు**

భక్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా స్టీల్ గ్లాసులను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏర్పాటు చేశారు. అన్ని త్రాగునీటి కేంద్రాలు, క్యూ లైన్లలో గ్లాసుల శుభ్రత పై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.

**సూచిక బోర్డులు**

భక్తులు దారి తప్పకుండా దర్శన మార్గాలు, క్యూలైన్లు, మరుగుదొడ్లు, త్రాగునీటి కేంద్రాలు, హెల్ప్ డెస్కులను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. తెలుగులో బోర్డులు ఏర్పాటు చేసి భక్తులకు మార్గనిర్దేశం చేస్తున్నారు.

**హెల్ప్ డెస్క్**

భక్తుల సమస్యలు, సందేహాలకు వెంటనే స్పందించేందుకు 10 హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. దర్శన సమయాలు, వసతి, వైద్య సహాయం, దివ్యాంగుల సదుపాయాలు తదితర సమాచారం ఇక్కడ పొందవచ్చని అధికారులు తెలిపారు.

**పారిశుధ్య నిర్వహణ**

పంచాయితీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో దేవస్థానం పరిసరాలు, ప్రధాన రహదారులు, క్యూలైన్లు, మరుగుదొడ్ల వద్ద పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టారు. చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు నిరంతరంగా కొనసాగించేలా ప్రత్యేక సిబ్బంది, వాహనాలను నియమించారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

**వైద్య శిబిరాలు**

భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అత్యవసర చికిత్స, ప్రాథమిక వైద్య సేవలు, మందుల పంపిణీ కోసం వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అనారోగ్యం, గాయాలు తదితర సమస్యలు తలెత్తిన వెంటనే చికిత్స అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. గుడి ఆవరణలో వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది ఉన్నారు.

**కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ**

జాతర ఏర్పాట్లు, సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల సహాయంతో భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# ప్రథమ స్నాతకోత్సవం మహోన్నత బహిరంగ సభ

**- విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాల ప్రధాన ఉత్సవం**
**- మదర్సా అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది**

కోదాడ; ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక)



కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శనివారం మదర్సా స్నాతకోత్సవ మహోన్నత బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక మత పెద్దలు హజరత్ మౌలానా పీఎం ముజమ్మిల్ అహ్మద్ సాహెబ్, హజ్రత్ మౌలానా సాహెబ్ ఎహ్ సొనుద్దీన్ సొహెబ్ ఖాస్మి సాహెబ్ లు పాల్గొని మాట్లాడారు గుడిబండ గ్రామంలో 10 సంవత్సరాల క్రితం మహమ్మద్ జాన్ షరీఫ్ సాహెబ్, మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ ఇద్దరు కలిసి దాతల సహకారంతో ధార్మిక విజ్ఞాన వ్యాప్తి చేయటానికి కరుణామయుడైన అల్లాహు పై నమ్మకంతో మదర్సా ధారుజ్జిక్ర్ ను స్థాపించారని వారి త్యాగం వెలకట్టలేనిది అని తెలిపారు. మదర్సా స్థాపించిన నాటి నుండి నేటి వరకు వందమంది విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత హాస్టల్ వసతి కల్పించినట్లు గుర్తు చేశారు వీరిలో 51 మంది విద్యను పూర్తి చేసుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు ద్రోపత్రాల ప్రధానోత్సవం తలపాక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఫిబ్రవరి 18వ తారీకు నుండి రంజాన్ నెల ప్రారంభమవుతుందని ముస్లిం సోదరులంతా భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు నమాజ్ చేసుకోవాలని అలాగే నిరుపేదలకు ధన రూపంలో కానీ వస్త్రాల రూపంలో కానీ సహాయం చేయాలని తెలిపారు అలాగే సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలు దురాచారాలు అన్యాయమైన పద్ధతులు మరియు సామాజిక అసమానతలు తొలగించి సమాజాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు ముస్లింలు ముందుండాలని తెలిపారు హజ్రత్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి భావుద్దీన్, మహబూబ్ అలీ, గౌస్ బాబా రఫీ, షేక్ కరిముల్లా, రఫీ, ఇక్బాల్, మౌలానా, హసన్ అలీ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురిని హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించిన కామారెడ్డి కోర్ట్

కామారెడ్డి,ఫిబ్రవరి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆరుగురిని హత్య చేసిన ఓ నిందితుడికి కామారెడ్డి కోర్టు సంచలన తీర్పునిచ్చింది. స్నేహితుడి ఇంటిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుని రుణం ఇప్పిస్తానని మోసం చేయడమే కాకుండా అటు రుణం ఇవ్వకుండా, ఇటు ఇంటిని అప్పగించకుండా స్నేహితుని కుటుంబ సభ్యులను హత్య చేసి వివిధ ప్రాంతాల్లో పాతిపెట్టి, దహనం చేసిన నిందితునికి ఉరిశిక్ష విధిస్తూ కామారెడ్డి కోర్టు తీర్పు వెలువరించింది. 2023 డిసెంబర్ 23న సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని మహిళ శవం దహనం చేశారనే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా ఉన్న సీసీ ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానంతో ఓ కారును గుర్తించి కారు నంబర్ ఆధారంగా నిజామాబాద్ జిల్లా మాక్లూర్ గ్రామానికి చెందిన మెడిద ప్రశాంత్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా మరొక ఐదుగురిని హత్య చేసినట్టు తేలింది. నిందితుడు ప్రశాంత్ తన స్నేహితుడైన పూణే ప్రసాద్ ఇంటిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకుని రుణం ఇప్పిస్తానని ప్రసాద్ ను నమ్మించాడు. నెలలు గడుస్తున్నా రుణం ఇప్పిచకపోవడంతో ఒకరోజు ప్రశాంత్ ను నిలదీసి అడిగాడు. దాంతో కుటుంబ సభ్యులందరిని హత్య చేస్తే రుణం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇల్లు కూడా తన సొంతం అవుతుందని ప్రశాంత్ భావించాడు. వెంటనే తన తమ్ముడు తేజ కిరణ్, మరొక వ్యక్తి గుగులోత్ విష్ణుకు విషయం చెప్పగా ఒకే చెప్పారు. నవంబర్ 29న విష్ణు తన స్నేహితుడైన బారోత్ వంశీకృష్ణను కూడా తోడుగా తీసుకుని రాగా అందరూ కలిసి ప్రసాద్ ను మాక్లూర్ శివారులోని అడవిలోకి తీసుకెళ్లి హత్య చేసి అక్కడే గుంత తీసి పాతిపెట్టారు. మరుసటి రోజు ప్రసాద్ భార్య రమణి అలియాస్ శాన్వికను ప్రసాద్ రమ్మంటున్నాడని నమ్మించి కారులో తీసుకెళ్లి తాడుతో గొంతు బిగించి హత్య చేశారు.

# కేసాన్ని పూర్ణయ్య తండ్రి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మాడుగులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 14:(తెలంగాణ పత్రిక):-

కల్వలపాలెం గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసాని పూర్ణయ్య తండ్రి కేసాని సత్యనారాయణ మరణించడం జరిగింది. ఈరోజు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు భాస్కరరావు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది. అదే విధంగా గోపి బైక్ యాక్సిడెంట్ లో అతనికి గాయాలు కాగా అతన్ని పరామర్శించి కేసాని నర్సయ్య ను వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్యా, పొనుగోటి చొక్కరావు, నిమ్మల నవీన్ రెడ్డి, మారుతి వెంకటరెడ్డి, యాతం నరేందర్ రెడ్డి, నాంపల్లి జగన్, మోహన్ రావు, నాంపల్లి గిరి, కేసాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## యువతకు మల్టిమీడియా పై అవగావాహన సదస్సు. పాస్టర్ యేసయ్య




కోదాడ : ఫిబ్రవరి 14(తెలంగాణ పత్రిక)

ఫిబ్రవరి 14 వాలెంటెన్స్ డే సందర్భంగా శనివారం కోదాడ పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో యువతకు డ్రగ్స్ మరియు మల్టీమీడియా పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాయేసయ్య పాల్గొని మాట్లాడారు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అవగాహన సదస్సులు యువతి యువకులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు యువత చెడు ఆలోచనలు మాని, తమ దృష్టి చదువు మీదను భవిష్యత్తు మీదను సృష్టి సాధించాలని తల్లిదండ్రుల మాట విని విద్యలో మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించాలని తెలిపారు ఈ అవగాహన సదస్సును ఉదేశించి కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ మైనారిటీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు వంటిపాక జానకి ఏసయ్య, రెవ ఎనోశారాజ్ యువతను ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమంలో పాస్టర్ అబ్రహం,పాస్టర్ రాజేష్, పాస్టర్ ప్రభుదాస్ ,సామ్యూల్, డానియల్ ,యువత పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక)

క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న సి. ఎం. కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి ఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహ పడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటా లో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం ప్రజలతోనే అనునిత్యం

**- చిలివేరి రమేష్ రజిని భారతి**

నర్సంపేట ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఈ మున్సిపాల్టీ ఎన్నికల్లో 28 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గా పోటీ చేసికొద్ది తేడాతో ఓడిపోయిన చిలువేరు. రజనీ భారతి రమేశ్ అయిన నాకు ఓట్లు వేసినా ప్రజలకు కృతజ్ఞతలు. ఓటమిని గౌరవిస్తూ ప్రజల తీర్పును శిరసావహిస్తము. గెలుపు ఓటములు సహజం ఓడిన నా వార్డు ప్రజల కోసం లక్ష్యంగా పని చేస్తూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి. మాధవరెడ్డి ఆశీస్సుల తో అభివృద్ధి కోసం కృషి చేస్తాను. మాకు ఓటు వేసిన 334 ఓటర్లకు రాత్రిం పగలు కష్టపడి నాకోసం పని చేసిన కార్యకర్తలకు , మహిళలకు, యువకుల కు, అభిమానులకు, మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్య వాదములు తెలుపుతూ మీరు చూపిన ప్రేమే మాకు శ్రీరామ రక్ష

## ఆర్.వి ఫౌండేషన్ క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి

మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ యువకులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మహాశివ రాత్రి జాగరణ సందర్భంగా యువకులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు బాక్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని ఆదివారం సాయంత్రం 6:00 నుండి లేక్ వ్యూ కాలనీ శ్రీ స్పోర్ట్స్ ఎరిన ఆవరణంలో బాక్స్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు 20,000/- నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్స్ కి 10,000/- రూపాయల నగదుతో పాటు ట్రోఫీ, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ లకు ప్రత్యేక బహుమతులు ఉంటాయని,మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్సై పుష్ప రాజ్



సదాశివనగర్, ఫిబ్రవరి14(తెలంగాణ పత్రిక):

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన కఠిన చర్యలు తీసుకుంటామని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్,జూదం పట్టుబడిన వారికి శనివారం మండల కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తులకు, జూదం పట్టుబడిన వారికి,తాగి వాహనాలు నడిపడం వల్ల జరిగే అనర్దాల గురించి కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగింది.తాగి వాహనాలు నడిపి పట్టుబడిన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వారి తల్లితండ్రుల,లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని వారు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోయి,వారివారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పని,రోడ్డు ప్రమాదాల లో ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని అన్నారు.అదేవిధంగా రోడ్డు పై వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిభందనలను పాటించాలని కోరారు.

## మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా గాజుల ముఖేష్ గౌడ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14,(తెలంగాణ పత్రిక)

మొన్న వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికున్నట్టు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శనివారం ప్రకటించారు. అదే విధంగా 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బోట్ల అనిత, 4 వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి, 6 వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత - రాకేష్, లక్షట్టిపేట మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ బుద్దే సిద్దార్థ, చెన్నూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి, మరియు 18 వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ ను బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని రఘునాథ్ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

- సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్
- భీమేశ్వర ఆలయంలో పూజలు
- ఆర్టీసీ ఉచిత రవాణా బస్సు ప్రారంభం
- రాజన్న ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, తెలంగాణ పత్రిక



రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్చం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు.

**ఆలయ విస్తరణ పనుల పరిశీలన**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.

**ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభం**

వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.

**ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాల లో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు.సమావేశంలో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

- 1300 సంవత్సరాల నాటి ప్రసిద్ధిగాంచిన దేవాలయం
- 365 రోజులు సూర్యాస్తమ సమయంలో స్వామి వారిపై సూర్యకిరణాలు పడేటువంటి మొట్టమొదటి దేవాలయం
- సకల అపమృత్యు దోషాలు తొలగించేటువంటి ఏకైక మహా పుణ్యక్షేత్రం ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి దేవాలయం
- గ్రామంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 14:(తెలంగాణ పత్రిక):-




నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని దేవాలయ కమిటీ తెలిపారు. సుమారు 1300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ప్రాచీన దేవాలయం ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా శాస్త్రీయ విశిష్టతతో కూడిన మహా పుణ్యక్షేత్రంగా పేరుగాంచింది. సంవత్సరంలో 365రోజులు సూర్యాఆస్తమ సమయంలో స్వామి వారి పై నేరుగా సూర్యకిరణాలు పడే విధంగా నిర్మితమైన మొట్టమొదటి దేవాలయం గా ఈ ఆలయం విశేష గుర్తింపు పొందింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష కార్తీక మాస పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవలయ కమిటి చైర్మన్ విద్యాసాగర్ దేవాలయ అర్చకులు రెంటాల మనీశర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. అని సకల అభిషేక దోషాలు తొలగించేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తూ ప్రత్యేక మహాపూజా విధానాన్ని సిద్ధం చేశామన్నారు. సుమారు 1300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పురాతన దేవాలయం భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిందని, 365 రోజుల పాటు నిరంతరం స్వామివారికి నిత్య పూజలు జరుగుతుంటాయని ఆలయ అర్చకులు తెలిపారు. స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు నిర్వహిస్తే విశేష ఫలితం లభిస్తుందని పండితులు పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో భాగంగా ఉదయం 5 గంటల స్వామివారికి ప్రతమాభిషేకం 9 గంటలకు మహా పుష్పార్చన 10 గంటల కు గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు సాయంత్రం 6గంటల నుండి రెండు రోజులపాటు మూడు గ్రామాలలో రాజమండ్రి కళాకారులచే గ్రామోత్సవ మహా సేవ కార్యక్రమం కొనసాగ నుంది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# ఎడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు





- ఎడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
- రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా
- భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి
- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 14 ఫిబ్రవరి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు.రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళు ,, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది ఉన్నారు

# వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి





- ప్రజలకు అందుబాటులో సెంట్రల్ బ్యాంక్ సేవలు
- సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ,
- సెంట్రల్ బ్యాంక్ నూతన భవనంలో విధుల నిర్వహణ ప్రారంభం

నర్సంపే ఫిబ్రవరి తెలంగాణ పత్రిక

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ ఖాతాదారుల సేవలతోపాటు రైతుల పట్ల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ స్పష్టం చేశారు. నర్సంపేట పట్టణంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ ను నూతన హంగులతో పట్టణంలోని అంగడి రోడ్డులో పూర్తిస్థాయిలో బ్రాంచ్ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ అధ్యక్షతన సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ హైదరాబాద్ జోనల్ ముఖ్య అధికారి ధరమ్ సింగ్ నాయక్, వరంగల్ రీజినల్ ముఖ్య అధికారి కృష్ణ మోహన్, వరంగల్ జిల్లా నాబార్డు డిడిఎం టి.రవి, ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ఏఎస్ కె శర్మలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ రుణ వితరణ కార్యక్రమం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. అలాగే సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న సెంట్ అగ్రిగోల్డ్ లోన్, సెంట్ ఫుడ్ ప్రొడక్షన్ ప్లస్ రైస్ మిల్లు, సెంట్ జిఎస్టి, సెంట్ తనాఖ వ్యాపారం రుణం, తోపాటు వివిధ పథకాలపై రైతులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ రకాల వ్యాపారస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ఉంటూ సేవలు అందించడమే మా లక్ష్యం అని అన్నారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రైతులు సామూహికంగా సెంటు కోల్డ్ స్టోరేజ్, సెంటు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ వంటి పథకాలను వినియోగించుసుకోవాలని సూచించారు. వ్యవసాయం కోసం విద్యుత్తును ఉపయోగించుకోకుండా ప్రైమ్ మినిస్టర్ కుసుం యోజన సౌర శక్తి పథకం వలన రైతు అన్ని విధాల ఆర్థికంగా ఎదగచ్చని సూచించారు. సెంటు రైస్ మిల్లు ద్వారా అభివృద్ధి కోసం ఐదు కోట్ల నుండి 100 కోట్ల వరకు తక్కువ వడ్డీతో ఈ పథకం ప్రారంభించుకోవచ్చని సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ముంబై ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ రైతులకు సూచించి పలు పథకాల పై అవగాహన పెంచారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ కార్యాలయం అధికారులు సాంబయ్య,రాజారాం,శ్రీకాంత్, నర్సంపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ తనుశ్రీ, సిబ్బంది ఉజ్మ,మౌనిక,సాదిక్, గోల్డ్ అప్రైజర్ వీరభద్రయ్యచారి తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్

- 10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం! ఖమ్మం : మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా : శీనన్న అడ్డాలో తిరుగులేని హవా తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. ఏదులాపురం : 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు. కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.కల్లూరు & సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు. ఇల్లందు&అశ్వారావుపేట : ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర! రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్ధలు కొట్టారు.భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు.పరకాల & స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.గణాంకాలే సాక్ష్యం : 249 వార్డుల ప్రచారం.174 స్థానాల్లో



విజయం మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

# కామారెడ్డిలో లక్షలు ఖర్చు చేసిన ఓడిపోయిన అభ్యర్థులు

కామారెడ్డి, ఫిబ్రవరి 14, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ కుర్చీపై కన్నేసిన ఆ నేతలు కౌన్సిలర్ గానే గెలలేక పోయారుఅసలు ఆ రేసులో నిల్చునే అవకాశాన్నే కోల్పోయారు. రచ్చ గెలిచేందుకు ఉత్సాహం చూపినా ఇంటనే గెలవలేకపోయారు. మునిసిపల్ ఎన్నికల్లో చైర్పర్సన్ పీఠం కచ్చితంగా తమకే దక్కేలా అధిష్టానం నుంచి హామీ తీసుకున్న అభ్యర్థులు తీరా సొంత గల్లీలోనే ఓటమిని మూటగట్టుకున్నారు. తమ వార్డు ల్లో ఓడి పోవడంతో చైర్పర్సన్ కుర్చీలపై ఆశలే గల్లంతయ్యాయి. దీంతో సదరు అభ్యర్థులు షాక్ కు గురయ్యారు. విజయం సాధిస్తామన్న ఆశలతో ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టిన అభ్యర్థులు తీరా ఓడిపోవడంతో తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. అందులో తమకన్నా తక్కువ ఖర్చు పెట్టినవారి చేతిలో ఓడిపోవడాన్ని జీర్ణించు కోలేకపోతున్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి ఓటర్లకు రూ.3 వేలతో పాటు గురిజెత్తు బంగారు నాణేలు పంచి పెట్టారు. ఇలా ఆ అభ్యర్థి వార్డులో ఏకంగా కోటి రూపాయల వరకు ఖర్చుచేశారు. సదరు అభ్యర్థి రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక్కడ పది లక్షలు కూడా ఖర్చు పెట్టని అభ్యర్థికే విజయం వరించింది. కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ నుంచి చైర్ పర్సన్ పదవులు ఆశించిన మహిళా అభ్యర్థులు ఘోర ఓటమిని చవిచూశారు. దాంతో ఆ వార్డులోనే కాదు పార్టీలో కూడా వారికి చీవాట్లు తప్పలేదన్న టాక్ వినిపిస్తోంది.అత్తగారింట ప్రజల మద్దతు లేకపోవడంతో తల్లిగారింటి వద్దనైనా మద్దతు లభిస్తుందేమోనని భావించినా అక్కడ కూడా చీత్కారమే ఎదురైందన్న గుసగుసలు విని పిస్తున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనముల రేవంత్ రెడ్డి ని గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య మర్యాద పూర్వక కలయిక

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 14 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఇల్లందు పురపాలకం కాంగ్రెస్ పార్టీ 19/24 విజయం పట్ల ఎమ్మెల్యే ని అభినందించిన ముఖ్యమంత్రి తెలంగాణ రాష్టంలో జరిగిన పురపాలక ఏన్నికల అనంతరం గౌరవ తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి శ్రీ అనముల రేవంత్ రెడ్డిని వారి స్వగ్రుహం రాష్ట నిటి పారుదల కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు తో పాటు మర్యాద పూర్వకంగా కలిసి,ఇల్లందు పురపాలకంలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలను వారి దృష్టికి తీసుకు వెళ్ళిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారు.



# భక్తి ముందు వయసు అడ్డు కాదు..!

- ఇరుముడి మోసిన నాలుగేళ్ల చిన్నారి

సదాశివపేట, ఫిబ్రవరి 14 (తెలంగాణ పత్రిక)



భక్తి ఉంటే వయసు అడ్డంకి కాదని మరోసారి నిరూపించాడు సదాశివపేట పట్టణానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి. పట్టణంలోని షెడ్డీ వినోద్, శ్వేత దంపతుల కుమారుడు హరిహరన్ అతి చిన్న వయసులోనే శివదీక్ష తీసుకొని అందరి మనసులను గెలుచుకున్నాడు. 41 రోజుల పాటు కఠినమైన శివదీక్ష నియమాల ను నిష్ఠగా పాటించిన హరిహరన్, శనివారం దీక్ష ఇరుముడిని కట్టుకొని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరాడు. ఈ వయసులో పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకే పరిమితమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, నాలుగేళ్ల వయసులోనే తల్లిదండ్రుల మాట వింటూ కఠోర దీక్ష చేపట్టడం పట్టణంలో విశేష చర్చకు దారి తీసింది. ఇరుముడిని నెత్తిన మోస్తూ, ముద్దు ముద్దు మాటలతో "ఓం నమశ్శివాయ" అని నామస్మరణ చేస్తూ మల్లికార్జున స్వామి దర్శనానికి బయలుదేరిన చిన్నారిని చూసి భక్తులు భక్తి భావంతో పులకించి పోయారు.దారిన వెళ్తున్న ప్రజలు చిన్నారిని చూసి సంబరపడుతూ, ఆధ్యాత్మిక భావోద్వేగంతో ఆశీర్వదించారు. శివదీక్ష అలంకరణలో హరిహరన్ దర్శన మిచ్చిన తీరు పట్టణవాసులందరినీ ఆకట్టుకోగా, "ఇలాంటి పిల్లలే మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం" అంటూ పలువురు కొనియాడారు.

## ఓటమి చెందామని అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుందని సిద్దార్థ భరోసా



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 14:(తెలంగాణ పత్రిక):-

మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను యువనేత సిద్ధార్థ శనివారం పరామర్శించారు. అభ్యర్థులెవ్వరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజం అని పేర్కొన్నారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో గెలుపు అంచున ఆగిపోయిన అభ్యర్థుల నివాసాలకు ఆయన స్వయంగా వెళ్లి, వారిలో ధైర్యాన్ని నింపారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు ఓటమితో కుంగిపోవద్దని సూచించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పనిచేసే తత్వం బీఆర్ఎస్ కార్యకర్తల డీఎన్ఏలోనే ఉంది. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఎన్నికల ఫలితాలు మనకు అనుకూలంగా రానంత మాత్రాన మనం చేసిన సేవ వృధా పోదని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి నమ్మకాన్ని మళ్ళీ గెలుచుకుందామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, పల్నాటి జానకి రెడ్డి, అంజి, బూర సైదులు, క్రాంతి, తుమ్మల ఫణి కుమార్, ఎం.డి షోయబ్, కాతోజు వినోద్ కుమార్, రమావత్ వినోద్ నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ మెట్రో రైలు స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

- సౌకర్యాలు,భద్రతా చర్యలు, సేవల పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 తెలంగాణ పత్రిక

శీతాకాల అధ్యయన పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారులు నాగోల్‌లోని నాగోల్ మెట్రో రైలు స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ మౌలిక వసతులు, ప్రజా రవాణా నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన పొందారు.మెట్రో రైలు నిర్వహణ వ్యవస్థ ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు, సేవల అమలు విధానం గురించి అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీ తగ్గింపులో, పర్యావరణ హిత రవాణా విస్తరణలో మెట్రో సేవల పాత్రను మెట్రో సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా అధికారులతో పరస్పర చర్చలు కూడా నిర్వహించారు. ఈ పర్యటనలో హైదరాబాద్ మెట్రో రైలు అధికారుల సమన్వయంతో వివరణాత్మక ప్రజెంటేషన్ నిర్వహించారు. పట్టణ మొబిలిటీ, పౌర సేవలు, సాంకేతిక వినియోగంపై ట్రైనీ అధికారులకు ప్రత్యేకంగా వివరించారు. కార్యక్రమంలో ఉప్పల్ మండల తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్,ఎంఆర్ఐ అశ్విని గౌడ్ జీపీఓ వెంకన్న పాల్గొన్నారు ప్రోటోకాల్ ఏర్పాట్లను నాయబ్ తహసీల్దార్ అలీ సమన్వయం చేశారు.అధికారులు ఈ సందర్శన ద్వారా పట్టణ రవాణా నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పెరిగిందని తెలిపారు.